@vaartanews @mvnewstv

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

www.mivaartanews.com

TGBIL/25/A0512

ఆదివారం
04 అక్టోబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్

MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :92
పేజీలు : 12 వెల : 5/-



వార్త

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857



PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE


## వాయుసేనకు ప్రతి ఏటా 36- 40 విమానాలు అవసరం



- ఫైటర్ స్క్వాడ్రన్ల సంఖ్య తగ్గిపోవడంపై ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ ఆందోళన
- దేశ సైనిక బలం విషయంలో వాయుసేన చాలా కీలకమని వెల్లడి
- ఏఐ ద్వారా ఎయిర్‌ఫోర్స్‌ను బలోపేతం చేస్తామని ప్రకటన
- "అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఐదో తరం ఫైటర్ ప్రోగ్రామ్‌లో జాప్యం జరిగితే మనం ఇతర ప్రత్యామ్నాయాలకు మళ్లాల్సి ఉంటుంది.

# ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి



- విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా ప్రతి వారం సమీక్షించాలి
- డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్..
- ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని మార్గనిర్దేశం
- విద్య, వైద్య శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల్లో సౌకర్యాల కల్పనపై అధికారులకు దిశానిర్దేశం
- సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలి
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలి

హైదరాబాద్

విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా అధికారులు ప్రతి వారం సమీక్షించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యా, వైద్యంపై సీఎంవో అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నిర్మాణంలోని ప్రధాన ఆస్పత్రులపై సీఎం ఆరా తీశారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఎల్బీనగర్, అల్వాల్ టిమ్స్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు. వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను ముందుగానే గుర్తించాలని సీఎం సూచించారు. అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలును వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఆయా ఆస్పత్రులు పూర్తయ్యే నాటికి అన్ని వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను అధికారులు - మిగతా 11లో

## కళ్యాణ లక్ష్మి పథకం స్థానంలో.. బంగారం




- 'తులం బంగారం' పథకం అమలుకు ప్రభుత్వం లైన్ క్లియర్..!
- తులం బంగారం పథకం అమలుకు రేవంత్ సర్కార్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది
- ఈ స్కీమ్ ఎప్పుడెప్పుడు అమలు చేస్తారా? అని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి
- దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకం మొదలుపెట్టాలని భావిస్తోంది
- దసరా సందర్భంగా ఈ స్కీమ్ ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది

## అంతా బాగుందనుకుంటే ప్రమాదమే..



- రానున్న ఆర్థిక సవాళ్లపై ఆర్‌బీఐ గవర్నర్ వార్నింగ్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతోందన్న ఆర్‌బీఐ గవర్నర్
- ఆర్థిక ముప్పుపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్న మల్హోత్రా
- ప్రపంచ దేశాల మధ్య విభేదాలు పెరుగుతున్నాయని వెల్లడి
- వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు ప్రభావం చూపుతున్నాయని ప్రకటన
- ఆర్థిక సమస్యలు ఒక్కసారిగా బయటపడొచ్చని హెచ్చరిక

# ప్రయాణికులకు ఎంతో సౌకర్యం

- మెట్రోలో మంత్రుల బృందం
- బేగంపేట నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్ వరకు ప్రయాణం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు మెట్రోలో ప్రయాణం
- కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఉమ్మడి పాస్ విశేషాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయాణించినట్లు మంత్రుల బృందం తెలిపింది.



హైదరాబాద్

హైదరాబాద్ మెట్రోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ప్రయాణించారు. నగర ప్రయాణికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన మెట్రో–ఆర్టీసీ కామన్ పాస్ విశేషాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మంత్రుల బృందం బేగంపేట నుంచి జూబ్లీ చెక్‌పోస్టు వరకు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికులపై ఆర్థిక భారం పడకుండా కాంబో పాస్ తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ–మెట్రో కామన్ పాస్‌తో ప్రయాణం మరింత సులభమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మెట్రో, ఆర్టీసీ సేవల సమన్వయంతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యమని తెలిపారు. మెట్రో దిగిన తర్వాత బస్సు కోసం ప్రయాణికులకు ఇక అయోమయం ఉండదన్నారు. ఒకే పాస్‌తో మెట్రో, ఆర్టీసీ ప్రయాణం ప్రయాణికులకు సౌకర్యవంతమైన విధానమని ఆయన కొనియాడారు. కామన్ పాస్ చాలా మంచి, అనుకూలమైన - మిగతా 11లో



## ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత

- తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- యాసంగిలో తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు.
- పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును అన్నదాతలు ప్రోత్సహించాలి
- రైతు నేస్తం 109వ ఎపిసోడ్‌లో రబీ విత్తన పంపిణీని ప్రారంభిస్తాం
- కొన్ని రకాల విత్తనాలకు వందశాతం సబ్సిడీ..

హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యాసంగిలో తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. స్వల్పకాలిక.. తక్కువ పెట్టుబడి పంటలను ఎంచుకోవాలని నిర్దేశించారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును అన్నదాతలు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. రైతు నేస్తం 109వ ఎపిసోడ్‌లో రబీ విత్తన పంపిణీని - మిగతా 11లో

## ఆ ఎన్నికలన్నీ చట్టవిరుద్ధమే



- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేయాలి'
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన డిమాండ్
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన ఆరోపణలు
- దేశంలో అన్ని ఎన్నికలు చట్టవిరుద్ధంగానే నిర్వహిస్తున్నారని వ్యాఖ్యలు
- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేసి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో మళ్లీ ఎన్నికలు జరపాలని డిమాండ్

## అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు



- చివరి నిమిషంలో కీలక నిర్ణయం!
- తొలుత అక్టోబర్ 4న పర్యటనకు ఖరారైన షెడ్యూల్
- మెదక్, కరీంనగర్‌లో పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- షెడ్యూల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- నిరాశలో బీజేపీ శ్రేణులు



## దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు రాహుల్ శ్రీకారం

- 'సత్యాగ్రహ' డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభం
- కీలక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు సత్యగ్రహ డిజిటల్ ప్లాట్‌ఫామ్ స్టార్ట్
- ఒంటరిగా వినిపించే గొంతుక అణిచివేతకు గురవుతుంది : రాహుల్

# సంపాదకీయం

## మిడ్-ఎయిర్ డ్రామా

దుబాయ్ నుండి టెల్ అవీవ్‌కు బయలుదేరిన ఫ్లైదుబాయ్ విమానంలో ఆకాశంలోనే ఊహించని విధంగా అత్యంత నాటకీయమైన, తీవ్ర భయాందోళనకరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ఇస్రాయెల్ ప్రయాణికులతో నిండిన ఈ విమానాన్ని కూల్చివేసేందుకు ఓమన్ దేశానికి చెందిన కో-పైలట్ యత్నించడం సంచలనం సృష్టించింది. తీవ్ర మత తీవ్రవాద భావజాలం కలిగిన ఈ ఓమన్ పైలట్, తన తోటి పైలట్‌పై ఒక్కసారిగా దాడికి తెగబడి విమానాన్ని కిందకు దించేందుకు ప్రయత్నించాడు. అతని ఉన్మాద చర్యల కారణంగా విమానం కేవలం 30 సెకన్ల వ్యవధిలోనే ఏకంగా 14,000 అడుగుల కిందకు పడిపోయింది. అలాగే కేవలం రెండు నిమిషాల కంటే తక్కువ సమయంలో మొత్తం 17,000 అడుగుల ఎత్తు నుండి విమానం వేగంగా కిందకు దూసుకుపోవడంతో విమానంలోని ప్రయాణికులు మరణభయంతో అల్లల్లాడిపోయారుఈ భయంకరమైన సన్నివేశంలో విమాన పైలట్-ఇన్-కమాండ్, భారతీయ మూలాలున్న కెప్టెన్ స్మిత్ మచ్చర్ అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించారు. సుమారు 13 సంవత్సరాలకు పైగా కమర్షియల్ విమానయాన అనుభవం, దాదాపు 9,750 గంటల ఫ్లయింగ్ రికార్డ్ ఉన్న స్మిత్ మచ్చర్, గతంలో స్పైస్‌జెట్‌లో 11 ఏళ్ల పాటు లైన్ ట్రైనింగ్ కెప్టెన్‌గా సేవలు అందించారు. కో-పైలట్ జరిపిన రక్తసిక్తమైన దాడిలో కెప్టెన్ స్మిత్ తీవ్రంగా గాయపడి, రక్తం ఓడుతున్నప్పటికీ, ఏమాత్రం ఉపేక్షించకుండా కాక్‌పిట్ తలుపులను అన్‌లాక్ చేయడంలో విజయం సాధించారు. విమానం నిటారుగా కిందకు పడిపోతున్న క్లిష్ట సమయంలో ఆయన కాక్‌పిట్ డోర్ తెరవడమే ప్రయాణికుల ప్రాణాలను కాపాడటంలో అతిపెద్ద మలుపుగా మారింది.కాక్‌పిట్ డోర్ తెరచుకోగానే యామివ్ హయూన్ అనే ఇస్రాయెలీ ప్రయాణికుడు తక్షణమే స్పందించి కాక్‌పిట్‌లోకి దూసుకెళ్లాడు. దాడికి తెగబడిన ఓమన్ పైలట్‌ను విమాన నియంత్రణ ప్యానెల్ నుండి వెనక్కి లాగి, ఇతర ప్రయాణికులు మరియు సిబ్బంది సాయంతో అతనిని పూర్తిగా లొంగదీసుకున్నాడు. అనంతరం విమానాన్ని సురక్షితంగా రక్షించి, సౌదీ అరేబియాలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ భయంకర సంఘటనలో కాక్‌పిట్ మొత్తం రక్తసిక్తమైనట్లు ప్రయాణికులు తెలిపారు. ఈ విపత్తు సమయంలో భారతీయ కెప్టెన్ స్మిత్ మచ్చర్ ప్రదర్శించిన అద్భుతమైన సమయస్ఫూర్తి, సాహసాన్ని ఇస్రాయెల్ ప్రధాని బె?ంజమిన్ నెతన్యాహు స్వయంగా కొనియాడారు.సహచర పైలట్ల కథనం ప్రకారం, దాడికి పాల్పడిన ఓమన్ పైలట్ ఎనిమిది నెలల క్రితమే ఫ్లైదుబాయ్‌లో చేరాడని, ఆయన తీవ్ర మత తీవ్రవాద భావాలు కలిగిన వ్యక్తి అని వెల్లడైంది. రోజులో విపరీతంగా ప్రార్థనలు చేయడం, మహిళలకు కనీసం షేక్ హ్యాండ్ ఇవ్వడానికి కూడా నిరాకరించడం వంటి ప్రవర్తన అతనిలో కనిపించేదని తెలిసింది. ఈ ఊహించని విమాన ప్రమాద ముప్పుపై ప్రస్తుతం సమగ్ర దర్యాప్తు జరుగుతుండగా, ఫ్లైదుబాయ్ సంస్థ ఇస్రాయెల్‌కు రాకపోకలు సాగించే తన విమాన సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది.ఫ్లై దుబాయ్ కంపెనీలో విమానాన్ని నడుపుతున్న భారతీయ పైలట్ స్మిత్ మచ్చార్ మీద ఒమన్ దేశానికి చెందిన కో పైలట్ దాడి చేసి కత్తితో అతడిని పొడిచాడు. అతడు తీవ్రంగా గాయపరుస్తున్నప్పటికీ పైలట్ ఏమాత్రం వెనుకడుగు వేయలేదు. పైగా విమానాన్ని ముందుకు పోనిచ్చాడు. విమానం తలకిందులు అవుతున్నప్పటికీ అతడు ఏమాత్రం వెనకడుగు వేయలేదు. తన ప్రాణాలు పోతాయని తెలిసినప్పటికీ కూడా తోటి ప్రయాణికుల ప్రాణాలను అతని కాపాడాడు.విమానం తలకిందులు కావడం.. అప్పటికే అది సౌదీ అరేబియా గగన తలం మీద ఉంది. అప్పటికే దాని నుంచి అత్యవసర పరిస్థితి అంటూ తబుక్ విమానాశ్రయానికి సంకేతం వచ్చింది. మరికొద్ది నిమిషాల్లోనే కోడ్ 7500 (హైజాక్) అంటూ సందేశం అందింది. ఈ సందేశంతో తీవ్ర కలకలం నెలకొంది. ఇజ్రాయిల్ దేశం మీద ఉగ్రదాడి జరుగుతుందని ప్రచారం మొదలైంది. పైగా విమానంలో ప్రయాణిస్తున్న మెజారిటీ ప్రయాణికులు ఇజ్రాయిల్ దేశానికి చెందినవారు. దీంతో ఇజ్రాయిల్ ప్రధానమంత్రి.. రక్షణ మంత్రి వెంటనే సమావేశం ఏర్పాటు చేశారు. ఇజ్రాయిల్ యుద్ధ విమానాలను రంగంలోకి దింపారు.అప్పటికే కత్తితో దాడి చేసిన కో పైలట్ ను పైలట్.. ప్రయాణికులు పట్టుకున్నారు. తీవ్ర గాయాలైన పైలెట్ కు విమానంలో ఉన్న ఒక వైద్యుడు ప్రాథమికంగా చికిత్స అందించారు. ఆ తర్వాత ప్రయాణికులలో ఇద్దరు ఇతర విమాన పైలట్ల సహాయంతో అభిమానాన్ని కిందికి మళ్లించారు. ఆ తర్వాత కోడ్ ను హైజాక్ నుంచి సాధారణ అత్యవసర పరిస్థితి కి మార్చారు.పైలట్ పై దాడికి పాల్పడి.. విమానాన్ని కూల్చాలి అనుకున్న ఒమన్ కో పైలెట్ విషయంలో అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కొన్ని సంవత్సరాలుగా ఇజ్రాయిల్, ఒమన్ దేశాల మధ్య అంతగా సంబంధాలు లేవు. దీనికి తోడు అరబ్, గల్ఫ్ దేశాల నుంచి ఇజ్రాయిల్ వచ్చే విమానాల మీద తీవ్రస్థాయిలో పరిశీలన ఉంటుంది. అలాంటిది ఇజ్రాయిల్ దేశానికి వెళ్లే విమానంలో పైలట్ గా ఒమన్ జాతీయుడిని ఎలా అనుమతించారు అనే విషయం మీద అనేక రకాల సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇజ్రాయిల్ రవాణా శాఖ మంత్రి కూడా ఈ వే సందేహాలను వ్యక్తం చేశారు. విమానం కూల్చడానికి ముందుగానే ప్రణాళిక రూపొందించారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అయితే ఒమన్ కో పైలట్ అసలు ఉద్దేశం ఏంటి.. అతని ప్రణాళిక ఏంటి.. దాడికి ఎందుకు ప్రయత్నించాడు అనే అంశాల మీద ఇంతవరకు క్లారిటీ లేదు. ఇతర వెనుక ఎవరైనా ఉన్నారా.. అందుకోసమే ఇదంతా చేశాడా అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది.పైలట్ మీద కత్తి దాడి జరిగిన తర్వాత విమానం తలకిందులుగా ప్రయాణించడం మొదలుపెట్టింది. కేవలం 29 సెకండ్ల కాలంలో 31 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న విమానం ఏకంగా 17 అడుగులకు దిగింది. దాదాపు 14 అడుగుల మేర నిలువుగా కిందికి దిగింది. ఆ తర్వాత 19 వేల అడుగులకు చేరుకుంది. ప్రయాణ మార్గాన్ని పూర్తిగా మార్చుకుంది. జోర్డాన్ సరిహద్దుల సమీపంలో అసాధారణమైన రీతిలో తిరిగింది. మళ్లీ వెనక్కి వెళ్ళింది. గంట తర్వాత సౌదీ అరేబియాలోని తబూకు విమానాశ్రయంలో ల్యాండ్ అయింది.

# ఆహార సంక్షోభం ముప్పు



న్యూయార్క్ ఏషియా సొసైటీ వేదిక మీద భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ రానున్న ఆహార సంక్షోభం గురించి చేసిన హెచ్చరికను ఏదో సాధారణ వ్యాఖ్యగా తీసుకోలేం. ఆయన చేసిన హెచ్చరిక కొత్తగా పుట్టుకు వచ్చింది కాదు. కొన్నాళ్లుగా దానిపై దేశంలో చర్చ నలుగుతూనే ఉన్నది. గోడదెబ్బ, చెంపదెబ్బ అన్నట్టుగా అంతర్జాతీయ సమస్యలు ఓ వైపు, పర్యావరణ క్షీణత మరోవైపు నుంచి తరుముతున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం, ఇరాన్‌పై అమెరికా యుద్ధం, అంతర్జాతీయంగా చమురు, ఎరువుల సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తున్నాయి. అమెరికా విధిస్తున్న పరిహార ఆంక్షలు దీనికి ఆజ్యం పోస్తున్నాయి. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు, ఇంధన ధరల అస్థిరత ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఈ సంక్షోభం భారత్ మీద ఎంత ప్రభావం చూపుతున్నదో నిర్ణయించేది మన దేశీయ సంసిద్ధత, విధానాల పటిష్టత, రాజకీయ విజ్ఞత మాత్రమే. దిగుమతులపై అధికంగా ఆధారపడటం భారత ఆర్థిక వ్యవస్థ ప్రధాన బలహీనత. ఇంధనం, ఎరువులు, ముడిసరుకుల విషయంలో విదేశీ మార్కెట్లపై ఆధారపడటం వల్ల అంతర్జాతీయ ధరలు పెరిగితే దేశీయంగా ఆ భారం మోయక తప్పదు. మరోవైపు సబ్సిడీలు పెంచాల్సి రావడం సహజం, ఆర్థిక లోటు పెరుగుదల, పరిమిత ఆదాయ వనరులు ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సామర్థ్యానికి పరీక్షలుగా మారాయి.

ఇక ఎల్ నినో ప్రభావం ఈ సవాళ్లకు మరొక అదనపు ముప్పును జోడిస్తున్నది. సాధారణంగా ఎల్ నినో వల్ల వర్షపాతం తగ్గిపోయి, ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. దీనివల్ల పంటలు దెబ్బతిని ఆహార కొరత ఏర్పడుతుంది. మహారాష్ట్రలో ఇప్పటికే కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. మన రాష్ట్రంలో ఈ ఏడాది మొత్తంగా చూస్తే వర్షపాతం సాధారణ స్థాయిలో ఉన్నట్టు చెప్తున్నప్పటికీ, 18 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. ఇటీవలి వర్షపాతం గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆగస్టులోనే సుమారు 38 శాతం వరకు వర్షాభావం నమోదవడం, మొత్తం మాన్సూన్ కూడా సాధారణ స్థాయికి తగ్గిపోవడం పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

ఎల్ నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఏర్పడిన వర్షాభావంలో భాగమే ఇది. దేశం మొత్తం గత దశాబ్దంలోనే కనిష్ఠ వర్షపాతం నమోదవడం ఈ సమస్యకు స్పష్టమైన సూచన. నాగార్జునసాగర్ వంటి కీలక జలాశయాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో నిండలేదు. ప్రవాహాలు అస్థిరంగా ఉండటం వల్ల భవిష్యత్ నీటి లభ్యతపై స్పష్టత లేదు. ముఖ్యంగా సెప్టెంబర్అక్టోబర్‌లో వచ్చే ప్రవాహాలపై ఆధారపడే పరిస్థితి గతంలో ఉన్నా, ఇప్పుడు వర్షాల అస్థిరత కారణంగా ఆ నమ్మకం తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉన్నది. దక్షిణ భారత రాష్ట్రాల రిజర్వాయర్లు కేవలం సుమారు 50 శాతం సామర్థ్యంతోనే ఉండటం సమస్య తీవ్రతను తెలియజేస్తున్నది.

రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ అందుబాటులో ఉన్న ప్రాజెక్టులను పడావుపెట్టి, పెండింగ్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్ల సాగునీరు తగిన స్థాయిలో అందుబాటులోకి రావడం లేదు. భూగర్భ నీటిమట్టాలు భారీగా పడిపోతున్నాయి. మరోవైపు పంట పెట్టుబడుల సమస్య వేధిస్తున్నది. ఇవన్నీ వెరసి సాగును సంకటంలో పడేస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో ఆహార కొరత లేకపోయినప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తుల ధరల పెరుగుదల సమస్య మాత్రం తీవ్రంగానే ఉంటుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు.

బహిరంగ మార్కెట్లో ఈసరికే రూ.70 దాటిన బియ్యం ధరలు సెంచరీ కొడతాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఉల్లిగడ్డల ధరలు కూడా కిలో రూ.60 దాటిపోయాయి. ఇక కూరగాయలు, ఇతర సరుకుల ధరలు సామాన్యులకు మోయరాని భారంగా పరిణమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఆహార సమస్య తీవ్రరూపం దాల్చవచ్చని విదేశాంగమంత్రి చేసిన హెచ్చరిక ప్రాముఖ్యం సంతరించుకున్నది. ధరల సమస్య స్థానంలో తీవ్రమైన ఆహార కొరత ఎదురుకాకుండా చూడటం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పెనుసవాల్‌గా ఉంటుంది. తక్షణం వ్యవసాయరంగ సమస్యలపై అవి సమన్వయంతో దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. అంతకన్నా ముందు ధరల తగ్గుదలకు చొరవ తీసుకోవాల్సి ఉన్నదని చెప్పక తప్పదు.

# నాలుగు స్తంభాలూ కూలుతున్నాయి!



మహాత్మాగాంధీ తన జీవితంలో చివరి మూడు దశాబ్దాలు బ్రిటిష్ వలసపాలన నుంచి భారత్‌కు స్వాతంత్ర్యం సాధించడంలో గడిపారు. 'స్వతంత్ర భారతదేశం ఎలా ఉండాలి?' అన్నదానిపై ఆయన తన భావనలను ఆ కాలంలో అరుదుగా రాశారు, మాట్లాడారు. అయితే 1922 మార్చిలో స్వరాజ్‌కు ఆయన ఒక చిన్న, సంక్షిప్త నిర్వచనాన్ని ప్రతిపాదించారు. నేడు మనం మళ్లీ దానిని గుర్తు చేసుకుని, స్ఫూర్తి పొందవలసిన అవసరమున్నది. అస్పృశ్యత నిర్మూలన, ఖద్దర్ ఉత్పత్తి, హిందూ--ముస్లిం సమైక్యత, అహింసా సాధన అనేవి ఆయన ఆశించిన స్వరాజ్‌కు పునాదులుగా ఉన్నాయి. స్వరాజ్ సౌధం ఎల్లప్పుడూ ఆధారపడి ఉండే నాలుగు మూల స్తంభాల్లో ఒక్కదాన్ని తొలగించినా మొత్తం సౌధమంతా కూలిపోతుంది.

స్వరాజ్ స్వరూప స్వభావాలకు ప్రాతిపదికలు అయిన ఆ నాలుగు ముఖ్య అంశాలను మరింతగా వివరంగా చూద్దాం. 'అస్పృశ్యత నిర్మూలన'ను విశాలార్థంలో సామాజిక న్యాయంగా నేడు మనం భావించవచ్చు. కులపరమైన అసమానతలే కాకుండా జెండర్ అసమానతలను సమూలంగా తొలగించడమే సామాజిక న్యాయం. కాంగ్రెస్‌లోని ఇతర సవర్ణ నాయకులు నెహ్రూ, పటేల్, బోస్ వలే కాకుండా భారత స్వాతంత్ర్య సాధనకు అస్పృశ్యతా దురాచారం ఎలా అవరోధమవుతుందో గాంధీకి నిశిత, సమగ్ర అవగాహన ఉంది. అస్పృశ్యత ఒక 'పాపం' అని, దానిని పాటిస్తున్నవారు 'హిందూ ధర్మ వినాశకులు' అని ఆయన నిరసించారు. మహిళా విముక్తి విషయమై కూడా గాంధీ పరిపూర్ణ శ్రద్ధ వహించారు. 1917లో వెలువరించిన ఒక ప్రసంగంలో గాంధీ ఇలా అన్నారు: 'మహిళలు పురుషుల సహవాసులు, మానసిక సామర్థ్యాలలో సమానులు. పురుషుని సమస్త కార్యకలాపాలలో పాల్గొనే హక్కు ఆమెకు ఉన్నది. స్వేచ్ఛా స్వాతంత్ర్యాల విషయంలో పురుషునికి ఎంత హక్కు ఉన్నదో మహిళకూ అంతే సమాన హక్కు ఉన్నది'. వలస పాలకులకు వ్యతిరేకంగా గాంధీ నిర్వహించిన సత్యాగ్రహాలు అన్నిటిలోనూ మహిళలు కీలకపాత్ర వహించారు. గాంధీ మహాత్ముని సాంఘిక సంస్కరణల అజెండాకు పరిమితులు ఉన్నాయి. అస్పృశ్యులను గౌరవప్రదంగా పిలిచేందుకై 'హరిజన్' అనే పదాన్ని ఆయన సృష్టించారు. ఇప్పుడు దాని స్థానంలో 'దళిత్' అనే పదం వాడుకలోకి రావడం ఒక వివేకవంతమైన కాలానుగుణ్య మార్పు. సంప్రదాయ ఆర్థిక వ్యవస్థలో మహిళలు పాల్గొనడంపై గాంధీ అభిప్రాయాలు సందిగ్ధ స్వభావంతో ఉండేవి. అయినప్పటికీ కుల దౌష్ట్యాలను, జెండర్ వివక్షను వ్యతిరేకించడంలో, వాటిని రూపుమాపే కృషిలో తన సమకాలీన జాతీయవాదులు అందరికంటే ఆయన చాలా అభ్యుదయాత్మకంగా ముందుండేవారు. ఖద్దర్ తయారీకి మహాత్ముడు ఇచ్చిన విశేష ప్రాధాన్యం గురించి చూద్దాం. గాంధీ కాలంలోనూ, ఆనాటి నుంచి ఈనాటి దాకా ఖద్దర్ తయారీ అంటే చులకనభావం వ్యక్తమవుతోంది. ఖద్దర్‌ను అంగీకరించడం అంటే ఆర్థికాభివృద్ధిని పెంపొందించే పారిశ్రామిక ఆర్థిక కార్యకలాపాలను తిరస్కరించడంగా పరిగణన అవుతుంది. అయితే స్వతంత్ర భారతదేశం ప్రస్తుతం అనుసరిస్తున్న ఆర్థికాభివృద్ధి బాట అనేక సమస్యల (సంపద కేంద్రీకరణ, గౌరవప్రద, అర్థవంతమైన ఉపాధి అవకాశాల కొరత, పర్యావరణ విధ్వంసం)కు కారణమవుతోంది. ఈ నేపథ్యంలో గాంధీ ఆర్థిక భావాలకు ఇప్పటికీ కొంత ప్రాధాన్యత ఉంది. ఆయన నిర్వహించిన ఖద్దర్ ఉద్యమం శ్రమ గౌరవానికి, స్థానిక స్వావలంబనకు ప్రాధాన్యమిచ్చింది. ప్రకృతిని, సహజ వనరులను విచక్షణాయుతంగా ఉపయోగించుకోవడం ఎంత ముఖ్యమో ఆయన తరచూ రాస్తుండేవారు. అనేక విధాలుగా గాంధీ ముందస్తు పర్యావరణవాది. వాయు, జల కాలుష్యాన్ని, భూసార క్షీణతను అరికట్టేందుకు, వాతావరణ మార్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు గాంధీ భావాలు, ఆచరణలు మనకు ఎంతైనా తోడ్పడగలవు.

గాంధీ స్వరాజ్‌కు మూడో మూల స్తంభం 'హిందూ--ముస్లిం ఐక్యత'. జాతి నిర్మాణంలో మత సామరస్యం ప్రాధాన్యాన్ని ఆయన దక్షిణాఫ్రికాలో తన జీవితానుభవాల నుంచి గ్రహించారు. బొంబాయిలోనే న్యాయవాదిగా గాంధీ రాణించి ఉంటే ఆయన క్లయింట్‌లు, స్నేహితులు దాదాపుగా అందరూ హిందువులు అయివుండేవారు. అయితే బొంబాయిలోను, రాజ్‌కోట్‌లోను న్యాయవాదిగా ఆయన విఫలమయ్యారు. గుజరాతీ ముస్లిం వ్యాపారస్థుల మధ్య వివాదాన్ని పరిష్కరించేందుకు ఆయన దక్షిణాఫ్రికాలోని దర్బన్ నగరానికి వెళ్లారు. అక్కడ ఆయన ఒక సాంఘిక సేవాకర్తగా పరిణమించారు. ప్రవాస భారతీయుల సమస్యల పరిష్కారానికి ఆయన విశేష కృషి చేశారు. ఈ కృషిలో పార్సీలు, ముస్లింలు, తమిళులు ఆయనకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించారు. దృఢమైన జాతీయవాదాన్ని అభివృద్ధిపరచడంలో మతపరమైన, భాషాపరమైన బహుళత్వాన్ని గౌరవించడం ఎంత ముఖ్యమో గాంధీ తెలుసుకున్నారు. 1908లో జోహాన్స్‌బర్గ్ జైలులో ఉన్న సమయంలో ఆయన ఇలా రాశారు: 'దక్షిణాఫ్రికాలో శ్వేతజాతి పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న భారతీయులలో హిందువులు, ముస్లింలు, పార్సీలు, క్రైస్తవులు, బెంగాలీలు, గుజరాతీలు, పంజాబీలు అనే తరతమ తేడాలు లేవు. మేమందరమూ భారతీయులమే. భారతదేశం కోసం పోరాడుతున్నాం'. జైలు నుంచి విడుదలైన తరువాత జోహాన్స్‌బర్గ్‌లోని భారతీయుల నుద్దేశించి గాంధీ మాట్లాడుతూ, 'రెండు కళ్లు (హిందువులు, ముస్లింలు) నిరపాయంగా ఉంటే మీరు వర్ధిల్లుతారు... ఉభయ మతాలవారు సమైక్యంగా ఉంటే భారత్‌కు మీరే పాలకులు అవుతారు' అని ఉద్ఘాటించారు. భారత్‌కు తిరిగివచ్చిన తరువాత ఆయన అవే సునిశ్చిత విశ్వాసాలతో పనిచేశారు. మత సామరస్యానికి ఎంతగానో కృషి చేసినా దేశ విభజనను నివారించడంలో గాంధీ విఫలమయ్యారు. 1947 ఆగస్టు తరువాత భారతదేశంలో ఉండిపోయిన ముస్లింలకు హిందువులతో పాటు సమాన హక్కులు లభించేందుకు ఆయన కృతనిశ్చయంతో పనిచేశారు. మైనారిటీల హక్కులను సంరక్షించేందుకై 1947 సెప్టెంబర్‌లో కలకత్తాలోను, 1948 జనవరిలో న్యూఢిల్లీలోను ఆయన నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ రెండు దీక్షల మధ్య కాలంలో 1947 నవంబర్ 15న న్యూఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ మౌలిక లక్ష్యాలకు పార్టీ సభ్యులందరూ కట్టుబడి ఉండాలని విజ్ఞప్తి చేశారు. హిందూ--ముస్లిం ఐక్యతకు కృషి చేయడం కాంగ్రెస్ స్వతస్సిద్ధ స్వభావమని, గత ఆరు దశాబ్దాలుగా అందుకు కాంగ్రెస్ చేస్తున్న కృషిని మరింత సమగ్రంగా కొనసాగించాలని ఆయన కోరారు. గాంధీ స్వరాజ్ నాలుగో మూల స్తంభమైన అహింసా సాధన గురించి చూద్దాం. గాంధీ అహింసా ప్రవక్త. ప్రజా జీవితంలో అహింసా పద్ధతులకు ఆయన ప్రాధాన్యమిచ్చారు. తన తుది శ్వాస వరకు అహింసను మనసా వాచా కర్మణా ఆచరించారు. దక్షిణాఫ్రికాలోని భారతీయుల హక్కుల కోసం చేస్తున్న కృషిలో భాగంగా గాంధీ 1909 వేసవికాలంలో లండన్ నగరానికి వెళ్లారు. ఆ రోజుల్లోనే భారతీయ యువకుడు ఒకరు ఒక బ్రిటిష్ ఉన్నతాధికారిని తుపాకీ కాల్పులతో హతమార్చాడు. ఈ ఘటన గాంధీని భీతావహుడిని చేసింది. ఆయన ఇలా రాశారు: ఇటువంటి హింసాత్మక చర్యలతో బ్రిటిష్ వారు భారత్ నుంచి నిష్క్రమించినా వారి స్థానంలో దేశ పాలకులు అయ్యేది ఎవరు? ఈ ప్రశ్నకు ఏకైక సమాధానం: హంతకులు. ఆ హంతకులు శ్వేత జాతీయులైనా లేక నల్ల జాతీయులైనా వారి పాలన నుంచి భారత్ ప్రయోజనం పొందదు, పొందలేదు'. లండన్ ఘటన సంభవించిన రెండు దశాబ్దాల అనంతరం భారత్‌లో యువ విప్లవకారుల 'హింసారాధన'ను గాంధీ ఎదుర్కోవలసి వచ్చింది. శ్వేత జాతీయులైన అధికారులను హతమార్చడమే దేశం నుంచి బ్రిటిష్ వారిని వెళ్లగొట్టేందుకు ఏకైక మార్గమని ఆ యువ విప్లవకారులు విశ్వసించారు. 'ఒంటరిగా పాల్పడే సాహసోపేత చర్యల వల్ల ఒక పరాధీన దేశం స్వాతంత్ర్యం పొందలేదని' ఆ యువ విప్లవకారులకు గాంధీ నచ్చచెప్పారు. స్వేచ్ఛా మందిరం నిర్మాణానికి వేలాది స్త్రీ పురుషుల, యువజనుల, వృద్ధుల సంఘటిత నిర్మాణాత్మక ప్రయత్నాలు అవసరమని ఆయన అన్నారు. దేశ స్వాతంత్ర్యం లేదా సమాజంలో మార్పు కోసం ప్రాణాలు అర్పించడానికి వెనుకాడని యువ విప్లవకారుల ధైర్య సాహసాలను ఆయన అంగీకరించారు. అయితే సాయుధ విప్లవాలతో ప్రపంచం విసుగు చెందిందని గాంధీ అభిప్రాయపడ్డారు. అహింసాయుత పోరాటం ద్వారా ప్రభావవంతమైన మార్పును సాధించవచ్చని మహాత్ముడు అన్నారు. స్వరాజ్‌కు గాంధీ విశిష్ట నిర్వచనమిచ్చి వంద సంవత్సరాలకు పైగా గడచిపోయింది. మరి ప్రస్తుత కాలంలో ఆ భావన, నాలుగు మూలస్తంభాలు ఎలా ఉన్నాయి? స్వతంత్ర భారతదేశ రాజ్య వ్యవస్థ విధులు, బాధ్యతల విషయమై గాంధీ స్వయంగా ఎప్పుడూ ఆలోచించలేదు. అయితే పాలనా పద్ధతులను విమర్శించేవారిని సంవత్సరాల తరబడి జైలులో ఉంచడానికి ప్రస్తుతం అమలులో ఉన్న శిక్షార్హమైన చట్టాలు, వాటి దుర్వినియోగంపై ఆయన తప్పకుండా దిగ్భ్రాంతి చెందేవారు. దేశ ప్రజల్లో మతపరమైన విభేదాలు సృష్టించేలా ఉంటున్న హోంమంత్రి, ప్రధానమంత్రి, అసోం, యూపీ, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల ముఖ్యమంత్రుల ప్రసంగాలు, వ్యాఖ్యలకు ఆయన తప్పకుండా భీతావహుడు అయ్యేవారు. పూర్తిగా అహింసాయుత పద్ధతులకు కట్టుబడి సూత్రబద్ధంగా సాగుతున్న ఉద్యమాలు, మరీ ముఖ్యంగా పౌరసత్వ సవరణ చట్ట వ్యతిరేక నిరసనలు, రైతుల పోరాటాలు, పర్యావరణ ఉద్యమాలు, ఇటీవలి విద్యార్థుల ఆందోళనలను ఆయన తప్పక అభినందించేవారు. దళితులు, మహిళలు, మైనారిటీలకు సమానహక్కులు, సమత్వ, సుస్థిర ఆర్థికాభివృద్ధి నమూనా, మనసా, వాచా, కర్మణా అహింసను ఆచరించడం--స్వేచ్ఛకు ఇవే అత్యంత ఆవశ్యకమైన నిబంధనలుగా మిగిలి ఉన్నాయి. వర్తమాన భారతదేశంలో గాంధీ స్వరాజ్ నాలుగు మూల స్తంభాలలో ప్రతి ఒక్కటీ బలహీనపడిపోయింది. ప్రభుత్వ చర్యల వల్లే కాకుండా అనేక సందర్భాలలో పౌరుల చర్యల వల్ల కూడా మరింత బలహీనపడ్డాయి. గాంధీ ఊహించిన స్వరాజ్ నిర్మాణం ఇంకా కూలిపోనప్పటికీ అది ఎంత మాత్రమూ బలంగా, స్థిరంగా లేదు.

# అచ్చుతాపురం అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా జాతీయ పోషణ మాసం

- పోషకాహారంతోనే చిన్నారుల ఆరోగ్యకర భవిష్యత్ : సర్పంచ్
- డబ్బా పాలు వద్దు.. తల్లిపాలు ముద్దు
--- తల్లులకు సర్పంచ్ శాంతయ్య అవగాహన

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 03 మీ వార్త వనపర్తి జిల్లా న్యూస్ :**





జాతీయ పోషణ మాసం సందర్భంగా అచ్చుతాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు మరియు మహిళలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు అందించాల్సిన పోషకాహారం, తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గర్భిణీలు--బాలింతలు పాటించాల్సిన ఆహార నియమాలపై అవగాహన కల్పించారు.డబ్బా పాలు వద్దు.. తల్లిపాలు ముద్దు" అనే సందేశంతో తల్లిపాల ప్రాధాన్యతను వివరించారు. చిన్నారుల తొలి దశ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో ముఖ్యమని, శిశువులకు వయస్సుకు అనుగుణంగా సరైన ఆహారం అందించడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించాలని సూచించారు. తల్లులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతుందని తెలిపారు.పిల్లల ఎదుగుదలలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహారాన్ని తల్లులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శాంతయ్య సూచించారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలపై ఎప్పటికప్పుడు అంగన్వాడీ సిబ్బంది సూచనలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివుడు, వార్డు సభ్యురాలు అనిత, అంగన్వాడీ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్ లలితమ్మ, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయుడు ప్రవీణ్‌రెడ్డి, ఆశా వర్కర్లు విజయలక్ష్మమ్మ, అలివేల, గ్రామ మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు. పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు...

# తొలిముద్ద' తో చిన్నారులకు పౌష్టికాహారం







- అంగన్‌వాడీ కేంద్రాల్లో అల్పాహార పథకాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 03 మీ వార్త నాగర్ కర్నూల్ జిల్లా,కొల్లాపూర్ న్యూస్ :**

చిన్నారుల ఎదుగుదలకు తొలిదశ నుంచే పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో అల్పాహార పథకం 'తొలిముద్ద' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అల్పాహార ('తొలిముద్ద' )కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లలకు అల్పాహారాన్ని మంత్రి జూపల్లి స్వయంగా తినిపించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ... మూడు నుంచి ఆరేళ్ల చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పౌష్టికాహారం ఎంతో కీలకమని అన్నారు. చిన్నారులకు ఉదయం అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగు పరచడంతో పాటు పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని చెప్పారు. అక్టోబరు 1 నుంచి నాగర్‌కర్నూల్‌తో పాటు రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో తొలిదశలో 'తొలిముద్ద' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు.పౌష్టికాహారంతో పాటు ప్రీ-స్కూల్ విద్య అందించడం ద్వారా చిన్నారుల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం...**

అంగన్‌వాడీ కేంద్రాల్లో 'తొలిముద్ద' కార్యక్రమం సక్రమంగా అమలయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిదండ్రులు సహకరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు...

# గిరిజన విద్యార్థులకు మెరుగైన వసతులు

- కొల్లాపూర్‌లో రూ.2.50 కోట్లతో ఎస్టీ బాలుర వసతిగృహ నిర్మాణానికి మంత్రి జూపల్లి శంకుస్థాపన

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 03 మీ వార్త నాగర్ కర్నూల్ జిల్లా,కొల్లాపూర్ న్యూస్ :**





గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలో రూ.2.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఎస్టీ బాలుర వసతిగృహం నూతన భవనానికి శనివారం మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గిరిజన విద్యార్థులు విద్యలో ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని వసతులను కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. విద్యార్థుల చదువుకు అనుకూలమైన వాతావరణం, సురక్షితమైన వసతి, నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటే వారు మరింత మెరుగ్గా విద్యనభ్యసించగలరని అన్నారు. గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని.. గిరిజన విద్యార్థులకు విద్యా అవకాశాలను మెరుగుపరిచి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. హాస్టళ్లలో భవనాలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం...**

గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి పోటీ ప్రపంచంలో రాణించేలా ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తోందని మంత్రి తెలిపారు. విద్యతోనే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమ వుతుందని.. గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. కొల్లాపూర్‌లో నిర్మించనున్న నూతన ఎస్టీ బాలుర వసతిగృహం అందుబాటులోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు మెరుగైన వసతి సదుపాయాలు కలగనున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు...

# క్రీడలతో శారీరక ఆరోగ్యం.. మానసిక ఉల్లాసం.. క్రమశిక్షణ

- చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలి: మంత్రి జూపల్లి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 03 మీ వార్త నాగర్ కర్నూల్ జిల్లా,కొల్లాపూర్ న్యూస్ :**








క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని.. క్రీడల ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఎల్లూరులో క్రీడా మైదానం అభివృద్ధి పనులకు శనివారం మంత్రి శంకుస్థాపన చేశారు.ప్రతిభావంతులైన క్రీడాకారులు మారుమూల ప్రాంతాలకే పరిమితం కాకుండా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభను చాటాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం రోజుకు కనీసం ఒక గంట వ్యాయామానికి కేటాయించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా వసతులను మెరుగుపరిచి యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు...

## హెచ్చరిక బోర్డులు లేక వాహనదారులకు తిప్పలు

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రెండు కిలోమీటర్లు వెళ్లి తిరిగి వస్తున్న వాహనదారులు
- సొంత ఖర్చుతో సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన సామాజిక కార్యకర్త

**మీ వార్త / కుత్బుల్లాపూర్ :**




రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నా.. వాహనదారులను అప్రమత్తం చేసేందుకు కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సూరారం ఎక్స్‌రోడ్ నుంచి బౌరంపేట్, శంబిపూర్, ఐడీఏ బొల్లారం, మియాపూర్ వైపు వెళ్లే మార్గంలో విశ్వకర్మ కాలనీ దాటిన తర్వాత రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి.

అయితే పనులు జరుగుతున్న విషయాన్ని ముందుగానే తెలియజేసే సూచికలు లేకపోవడంతో వాహనదారులు సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లి తిరిగి వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో భారీ వాహనాలతో పాటు ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

వాహనదారుల సమస్యను గమనించిన మాజీ లారీ యజమాని, నార్త్ రన్ సిటీ ఇసుక లారీల సంఘం మాజీ కార్యదర్శి, సామాజిక--పర్యావరణ కార్యకర్త రవీందర్ ముదిరాజ్ స్పందించారు. అధికారుల కోసం ఎదురుచూడకుండా తన సొంత ఖర్చుతో మూడు సూచిక బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించారు.

సూరారం చౌరస్తా నుంచి కట్టమైసమ్మ ఆలయం--బహదూర్పల్లి ఎక్స్‌రోడ్ చౌరస్తా వరకు వెళ్లి ఎడమవైపు తిరిగి బౌరంపేట్, ఐడీఏ బొల్లారం, బాచుపల్లి వైపు వెళ్లాలని సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాగేందర్, బాబు, నవీన్‌కుమార్, కార్తీక్, రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఇబ్బందులను గుర్తించి సొంత ఖర్చుతో సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన రవీందర్ ముదిరాజ్‌ను స్థానికులు, వాహనదారులు అభినందించారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో ఎస్సీ సెల్ నూతన కమిటీల నియామకం

- ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బంధముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో



**ఉప్పల్, అక్టోబర్ 3 ( మన మీ వార్త):**



ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్‌కు నూతన కమిటీలను నియమించారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కావాలి చంద్రయ్య సమక్షంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నియామకాలు జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా లింగంపల్లి రామకృష్ణ, ఏ బ్లాక్ అధ్యక్షుడిగా చింతల బాబు రావు, బీ బ్లాక్ అధ్యక్షుడిగా పాలేటి గౌరి సుదర్శన్‌ను నియమించారు. డివిజన్ అధ్యక్షులుగా రామంతాపూర్‌కు కశ్మాల్ల శంకర్, హబ్సిగూడకు సీహెచ్ లక్ష్మీనారాయణ, ఉప్పల్‌కు శీలం వెంకటేష్ (నవీన్), నాచారానికి ఏర్పుల సుజాత, హెచ్‌ఎంటీ నగర్‌కు చిలక నరేష్, చిలకనగర్‌కు పాలేటి డేవిడ్, వెంకట్ రెడ్డి నగర్‌కు ముత్యాల నరేష్, బీరప్పగడ్డకు తూర్పాటి జంగయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి దళిత, బహుజన వర్గాలు మొదటి నుంచి అండగా నిలుస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. నూతన కమిటీల ద్వారా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ పోరాట ఫలితంగా 63 మ్యాన్‌హోల్స్ సమస్యకు పరిష్కారం



**రామంతపూర్, అక్టోబర్ 3 ( మన మీ వార్త):**

ఉప్పల్ సర్కిల్ రామంతపూర్‌లో 63 మ్యాన్‌హోల్స్ సమస్యకు పరిష్కారం లభించింది. ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటం, అధికారులకు చేసిన విజ్ఞప్తుల ఫలితంగా మ్యాన్‌హోల్స్‌ను నిర్మాణం చేపట్టి రోడ్డును సమం చేశారు.రామంతపూర్‌లోని ఏడిఆర్‌ఎం ఆసుపత్రి నుంచి ఓల్డ్ రామంతపూర్ వరకు సుమారు రూ.కోటి వ్యయంతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే రోడ్డుపై ఉన్న 63 మ్యాన్‌హోల్స్‌ను రోడ్డు స్థాయికి సమం చేయకపోవడంతో ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. దీంతో బాటసారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది.ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ప్రజావాణి కార్యక్రమంలోనూ అధికారులను సమస్య పరిష్కరించాలని కోరారు.

ఈ సందర్భంగా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్స్‌కు నిర్మాణ పనులు చేపట్టి రహదారి స్థాయికి సమం చేశారు.సమస్యను పరిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్మికులు, నిర్మాణ పనుల్లో భాగస్వాములైన సిబ్బందికి ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎర్రం శ్రీనివాసులు, గోస్ల విజయ్ కుమార్, తెడ్డు రవీందర్ రావు, సిద్ధగోని రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 3 మీ వార్త వనపర్తి జిల్లా న్యూస్ :**




మాజీ మంత్రి, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా 23వ వార్డు కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ (చింటూ) హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకర్ గౌడ్ మాట్లాడుతూ... సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో ఆయనకు మరిన్ని విజయాలు చేకూరాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరుకున్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు. రైతులు, ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి మరింత కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాను" అని కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ తెలిపారు.

**జన్మదిన శుభాకాంక్షలు సార్...**

మీ సేవా ప్రయాణం విజయవంతంగా కొనసాగాలి...
ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలి...
ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ వెంట ఉండాలి...
మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ---
పలుస శ్రీకర్ గౌడ్ (చింటూ) 23వ వార్డు కౌన్సిలర్, వనపర్తి...

## ఘనంగా యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు..



**భూపాలపల్లి అక్టోబర్ 03 మీవార్తా :**

తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదిగిరి గౌడ్ గారి జన్మదిన వేడుకలు హనుమకొండ లో ఓ బి సి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో , 54వ డివిజన్ లలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా బర్త్ డే కేక్ కట్ చేయగా , వివిధ సంఘాల నాయకులు, గౌడ సంఘం నాయకులు శాలువాలతో సత్కరించారు. గౌడ జాతి గర్వించేలా, సమాజం స్ఫూర్తి పొందేలా, మీ సేవా పయనం నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తూ, సమాజ శ్రేయస్సే సంకల్పంగా, ఎందరో గౌడ బిడ్డలకు ధైర్యాన్ని నింపుతూ, ఎదుటివారి కన్నీటిని తన కన్నీటిగా భావిస్తూ నిరంతరం సేవా మార్గంలో పయనిస్తున్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ లికలకాలం నిండు నూరేళ్లు వర్ధిల్లాలని , ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం భాస్కర్ , రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వేణు మాధవ్ గౌడ్, రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి చక్రపాణి , తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల భరత్ గౌడ్, ధర్మ సేతు గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అనగంటి శ్రీకాంత్, జూనియర్ కాలేజీ డైరెక్టర్లు తీగల రాజ్ కుమార్ గౌడ్ , శ్రీరాం రెడ్డి, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బండారి జనార్దన్ గౌడ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకొండ రమేష్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర మరియు జిల్లా కమిటీ నాయకులు, వివిధ గౌడ సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు బోనగాని యాదగిరి గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు.....

## సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి సతీమణి రజిత పూజలు



శివ్వంపేట, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు నిలయమైన మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని పలు ఆలయాలను సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి సుభాష్‌రెడ్డి సతీమణి రజిత శనివారం దర్శించుకున్నారు. ముందుగా మండల కేంద్రమైన శివ్వంపేటలోని ప్రసిద్ధ శక్తిపీఠం బగలాముఖి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి అమ్మవారి ఆలయ విశిష్టత,క్షేత్ర ప్రాధాన్యతను ఆమెకు వివరించారు.

అనంతరం గూడూరు గ్రామంలోని గురుపీఠం దత్తాత్రేయ స్వామివారిని, పంచవటి షిర్డీ సాయిబాబా ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం చాకర్మెట్లలోని సహకార ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు నటరాజ్‌శర్మ, దేవదత్తశర్మలు ఆమెకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం అందించారు.

ఈ సందర్భంగా ఆలయాల ఆధ్యాత్మిక విశిష్టత,భక్తుల రాకపోకలు తదితర వివరాలను ఆమెకు ఆలయ నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈవో సార శ్రీనివాస్ ఆలయ వ్యవస్థాపక చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్,ఆలయ స్థలదాత పబ్బా రమేష్‌గుప్తా,సర్పంచ్ వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ స్మశాన వాటికల్లో సీవరేజ్ పైప్‌లైన్‌ను వెంటనే పునరుద్ధరించాలి

**-మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్**

**చిలుకానగర్, అక్టోబర్ 3 ( మన మీ వార్త):**

చిల్కానగర్ డివిజన్‌లోని హిందూ, ముస్లిం శ్మశాన వాటికల్లో దెబ్బతిన్న సీవరేజ్ పైప్‌లైన్‌ను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ భగాయత్‌లోని వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సీవరేజ్ పైప్‌లైన్ దెబ్బతినడంతో మురుగునీరు ఓవర్‌ఫ్లో అవుతూ శ్మశాన వాటికల ప్రాంగణం బురదమయంగా



మారిందని ఆమె తెలిపారు. దుర్వాసనతో పాటు పారిశుద్ధ్య సమస్యలు ఏర్పడి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, విషజ్వరాలు, ఇతర వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వివరించారు. దెబ్బతిన్న సీవరేజ్ పైప్‌లైన్‌ను వెంటనే పునరుద్ధరించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ్‌ను ఆమె కోరారు.

వినతిపై సానుకూలంగా స్పందించిన పంకజ్ వెంటనే జీఎం సంతోష్‌కు ఫోన్ చేసి హిందూ, ముస్లిం శ్మశాన వాటికలను సందర్శించి పరిస్థితిని పరిశీలించాలని, పైప్‌లైన్ పునరుద్ధరణకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమస్యపై వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ్‌కు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుపేద విద్యార్థుల కోసం ఉచిత ట్యూషన్ & లెర్నింగ్ సెంటర్‌ను ప్రారంభించిన చైల్డ్ వికాస్ ఫౌండేషన్









**ఉప్పల్, అక్టోబర్ 3 ( మన మీ వార్త):**

నిరుపేద మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల విద్యాభివృద్ధి, భవిష్యత్తుకు అండగా నిలిచేందుకు చైల్డ్ వికాస్ ఫౌండేషన్ (సీవీఫ్ ) మరో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఉప్పల్, చిల్కానగర్ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థుల కోసం ఉచిత సాయంత్రం ట్యూషన్ & లెర్నింగ్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు సాయంత్రం వేళల్లో ఉచితంగా ట్యూషన్ తరగతులు నిర్వహిస్తూ, వారి విద్యా సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నారు. పాఠశాలలో నేర్చుకున్న విషయాలను క్రమం తప్పకుండా సాధన చేయడంతో పాటు, విద్యార్థులకు కలిగే సందేహాలను వెంటనే నివృత్తి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

"ప్రాక్టీస్ కెన్ మేక్ పర్ఫెక్ట్ " అనే సూత్రంతో ఈ ఉచిత ట్యూషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను నిరంతరం ప్రాక్టీస్ చేయడం ద్వారా విద్యార్థులు మంచి అవగాహన, ఆత్మవిశ్వాసం మరియు మెరుగైన విద్యా ఫలితాలను సాధించగలరని చైల్డ్ వికాస్ ఫౌండేషన్ పేర్కొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీస్ చిల్కానగర్ ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చైల్డ్ వికాస్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను అభినందించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్యా సహాయం అందించడం ప్రశంసనీయమని అన్నారు. పాఠశాలకు సమీపంలోనే ఈ ఉచిత ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల తమ పాఠశాల విద్యార్థులు కూడా ఈ సేవలను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సీవీఫ్ ట్రస్టీ శ్రీమతి పుష్పా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల విద్యాభివృద్ధి కోసం ఇలాంటి మంచి అవకాశాన్ని ప్రారంభించినందుకు ఆమెకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న చైల్డ్ వికాస్ ఫౌండేషన్ హైదరాబాద్ మేనేజర్ రమేష్ దండుకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీవీఫ్ టీమ్ లీడర్లు ఎస్. మమత, అలివేలు లక్ష్మి తదితరులు పాల్గొని విద్యార్థులకు తమ సహకారం అందించారు. ఉచిత ట్యూషన్ ɑ లెర్నింగ్ సెంటర్ ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, వారి సందేహాలను నివృత్తి చేయడం, నిరంతర సాధనకు ప్రోత్సహించడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం మరియు వారి భవిష్యత్తుకు మెరుగైన అవకాశాలను కల్పించడం చైల్డ్ వికాస్ ఫౌండేషన్ లక్ష్యంగా పెట్టుకుంది.

# రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో కెరీర్ శిక్షణ

- విద్యార్థినులకు ఇంటర్వ్యూ, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ
- 50కి పైగా ఆన్‌లైన్ సర్టిఫైడ్ కోర్సులకు అవకాశం
- రెజ్యూమ్‌కు ఉపయోగపడే సర్టిఫికెట్లపై అవగాహన
- ఐటీ , నాన్ - ఐటీ , బ్యాంకింగ్ , ఫైనాన్స్ , మార్కెటింగ్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు
- శిక్షణ అనంతరం జాబ్ డ్రైవ్‌కు ప్లేస్‌మెంట్ సపోర్ట్
- విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం, ఉద్యోగ నైపుణ్యాల పెంపే లక్ష్యం

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 3 మీ వార్త వనపర్తి జిల్లా న్యూస్ :**

విద్యార్థినుల్లో ఉద్యోగ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కెరీర్ ట్రైనింగ్ ɑ ప్లేస్‌మెంట్ సపోర్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టీఎస్కెసి ) ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 3 వరకు ఈ శిక్షణ కొనసాగింది. శిక్షణలో భాగంగా విద్యార్థినులకు ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, ఉద్యోగ అన్వేషణ విధానాలు తదితర అంశాలపై యాక్టివిటీ ఆధారిత శిక్షణ అందించారు. అదేవిధంగా 50కి పైగా ఆన్‌లైన్ సర్టిఫైడ్ కోర్సులను పూర్తి చేసుకునే అవకాశం







కల్పిస్తున్నారు. శిక్షణ అనంతరం జాబ్ డ్రైవ్ నిర్వహించి ఐటీ , నాన్ - ఐటీ , బ్యాంకింగ్ , ఫైనాన్స్ , మార్కెటింగ్ తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాల కోసం విద్యార్థినులకు ప్లేస్‌మెంట్ సపోర్ట్ అందించనున్నారు. గత విద్యా సంవత్సరంలో నిర్వహించిన కెరీర్ శిక్షణ కార్యక్రమానికి కొనసాగింపుగా, రిలయన్స్ ఫౌండేషన్ నుంచి అందిన సమాచారం మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థినులు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్, ధామోదర్ రెడ్డి, టీఎస్కెసి కోఆర్డినేటర్ ఎస్. స్వామి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని టీఎస్కెసి మెంటర్ కె. నాగేంద్ర చారి సమన్వయం చేయగా, మాస్టర్ ట్రైనర్ ఎండీ . టూసీఫ్ బారి విద్యార్థినులకు శిక్షణ అందించారు...

# గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు

**- ఎస్సై పోచంపల్లి సతీష్ ?**

**చిట్యాల, అక్టోబర్ 3 (మీవార్తా) :**

చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని జూకల్ శివారులో గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోచంపల్లి సతీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనెల 3 శనివారం రోజున ఉదయం చిట్యాల పోలీస్ స్టేషన్ ఎస్సై 2 పి ఓంపాల్ కు జూకల్ శివారులోని కెనాల్ సమీపంలో గల ఖాళీ ప్రదేశంలో కొంతమంది గంజాయి సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందింది. అనంతరం ఎస్సై-2 పి ఓంపాల్ పోలీస్ సిబ్బంది లతో కలిసి ఉదయం10 గంటల ప్రాంతంలో సంఘటనా స్థలానికి చేరుకోగా పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన ఐదుగురు వ్యక్తులను వెంబడించి అదుపులోకి తీసుకున్నారు.

అదుపులోకి తీసుకున్న వ్యక్తుల వివరాలు చల్లగరిగ గ్రామానికి చెందిన ?మ్యాదరి ప్రశాంత్ (24) ఇదే గ్రామానికి చెందిన ?దూడపాక ప్రకాష్ (21) బైస బన్నీ (23) కుంచం బన్నీ (22) ముచినిపర్తి గ్రామానికి చెందిన ?పసరగొండ సంజయ్ రాజ్ (19) లు ఉన్నారు. వైద్య పరీక్షల్లో పాజిటివ్ నివేదిక మరియు సమర్పించిన నివేదిక ఆధారంగా నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసుపై తదుపరి దర్యాప్తును వేగవంతం చేశామని మండలంలో మాదకద్రవ్యాల వినియోగం రవాణా లేదా విక్రయాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## కొంపల్లి కిమ్స్‌లో ఉద్రిక్తత 12 గంటల్లో రూ.2.5 లక్షల బిల్లు..



- చికిత్స పొందుతూ యువకుడి మృతి
- ఆస్పత్రి వద్ద కుటుంబ సభ్యులు, బంధువుల ఆందోళన 70 వేలు చెల్లించి మృతదేహం తరలింపు



**మీ వార్త / కుత్బుల్లాపూర్ :**

కొంపల్లి కిమ్స్ ఆస్పత్రి వద్ద శనివారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందగా, కేవలం 12 గంటల వ్యవధిలోనే రూ. 2.5 లక్షల బిల్లు వేశారంటూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం జీడిమెట్ల గ్రామానికి చెందిన పంచర్ షాప్ నిర్వాహకుడి కుమారుడు నూర్ ఆలం (28) శుక్రవారం సాయంత్రం తీవ్రమైన కాలేయ సమస్య (జాండీస్/కామెర్లు) మరియు ఒళ్లు నొప్పులతో అస్వస్థతకు గురయ్యాడని కుటుంబ సభ్యులు శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో కొంపల్లిలోని కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. అయితే, అడ్మిట్ అయిన కొన్ని గంటల్లోనే ఆయన పరిస్థితి విషమించిందని వైద్యులు తెలిపారు. శనివారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో నూర్ ఆలం చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. యువకుడు మృతి చెందిన కొద్దిసేపటికే ఆస్పత్రి సిబ్బంది సుమారు ?2.5 లక్షల దాకా వైద్య బిల్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో చేరిన 12 గంటల వ్యవధిలోనే ఇంత భారీ స్థాయిలో బిల్లు వేయడంపై మృతుడి కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో ఆస్పత్రి వద్దకు చేరుకుని యాజమాన్యానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. సామాన్య కుటుంబానికి చెందిన వ్యక్తి వద్ద నుంచి ఇంత పెద్ద మొత్తంలో వసూలు చేయడం దారుణమని, ఆస్పత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చివరకు ఆందోళనల మధ్య ?70,000 చెల్లించిన అనంతరం ఆస్పత్రి సిబ్బంది మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఒక్కగానొక్క కుమారుడి మృతితో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.

## జిల్లా మైనారిటీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్‌గా మహమ్మద్ ఉస్మాన్

**మీ వార్త / కుత్బుల్లాపూర్ :**





మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మైనారిటీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్‌గా మహమ్మద్ ఉస్మాన్ నియమితులయ్యారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి ఉస్మాన్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.

మహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు కల్పించేందుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మైనారిటీ వర్గాల సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విద్య, ఉపాధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహమ్మద్ ఉస్మాన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## జన్మదిన వేళ నిరంజన్‌రెడ్డికి ఆత్మీయ శుభాకాంక్షలు

- మాజీ మంత్రికి పలుస రమేష్ గౌడ్ ప్రత్యేక అభినందనలు

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 3 మీ వార్త వనపర్తి జిల్లా న్యూస్ :**




మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ ఆత్మీయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిరంజన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని రమేష్ గౌడ్ ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతూ ప్రజలకు సేవ చేయాలని కోరుకున్నారు. జన్మదినం సందర్భంగా ఆత్మీయ అభినందనలు.. నిరంజన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పలుస రమేష్ గౌడ్...

# అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించొద్దు

- తొలగించిన అర్హుల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలి
- అభ్యంతరాలు తెలిపేందుకు ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలి
- ఎస్ఐఆర్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలి
- పేదలు, వలస కార్మికులు, వృద్ధులకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలి
- సిఈసి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి డిమాండ్

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 3 మీ వార్త వనపర్తి జిల్లా న్యూస్ :**






ఎస్ఐఆర్ పేరుతో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మేఘారెడ్డి కోరారు. ఓటరు పేరు తొలగించిన సందర్భంలో అందుకు సంబంధించిన కారణాన్ని తెలియజేయడంతో పాటు, సంబంధిత వ్యక్తి తన అభ్యంతరాన్ని నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి అధికారికంగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, క్లెయిమ్స్--అభ్యంతరాల ప్రక్రియ, అప్పీల్ వంటి సేవలు అందుబాటులో ఉన్నట్లు ఈసిఐ పేర్కొంది. తెలంగాణకు సంబంధించిన 2026 ఎస్ఐఆర్ షెడ్యూల్‌లో తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ అక్టోబర్ 1గా పేర్కొంది. ఎన్నికల కమిషనర్ల నియామక విధానం, ఎన్నికల ప్రక్రియపై ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకోవాలని మేఘారెడ్డి కోరారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంచేలా పారదర్శకత, నిష్పక్షపాతత్వం, విశ్వసనీయతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిపై ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను దృష్టిలో ఉంచుకుని ఆయన నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని మేఘారెడ్డి డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ ప్రస్తుతం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఉన్నట్లు ఎన్నికల సంఘం అధికారిక రికార్డులు పేర్కొంటున్నాయి. ఓటు హక్కు ప్రజల హక్కు.. దాన్ని కాపాడటం మనందరి బాధ్యత. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడుతాం" అని మేఘారెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన ఓటర్ల పేర్ల పునరుద్ధరణ, ఎస్ఐఆర్ ప్రక్రియపై అభ్యంతరాలు, ఎన్నికల సంఘం స్వతంత్రత వంటి అంశాలపై ఇండియా కూటమి ప్రజల తరఫున పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జబ్బార్, డి.కురుమయ్య, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రహీం, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా, బాబు గౌడ్, గణేష్, మండ్ల రాజు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కోళ్ల వెంకటేష్, బి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## చెరువు శిఖం కబ్జాపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన రైతులు

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (3):**



తహసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న సికింద్లాపూర్ రైతులు



చెరువు శిఖం ను అక్రమంగా కబ్జా చేసి పంట సాగు చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సికింద్లాపూర్ గ్రామానికి చెందిన రైతులు శనివారం తహసిల్దార్ కమలాద్రికి వినతిపత్రం అందజేశారు. రైతుల వివరాల ప్రకారం.. మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామంలోని దేవుని చెరువు సర్వే నంబర్ 148లోని సుమారు రెండు ఎకరాల చెరువు శిఖం అక్రమంగా కబ్జా చేసి పంట సాగు చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం సికింద్లాపూర్ రైతులు తహసిల్దార్ కమలాద్రికి వినతిపత్రం అందజేశారు. రైతులకు వివరాల మేరకు మండల పరిధిలోని సికిందల్లాపూర్ గ్రామంలో దేవుని చెరువు సర్వే నంబర్ 148 చెరువు శిఖం ను గ్రామానికి చెందిన చేగూరి ఆంజనేయులు గౌడ్ రెండు ఎకరాల చెరువు శిఖంను కబ్జా చేసి, బోరు వేసి పంట సాగు చేస్తున్నడంతో చెరువు విస్తీర్ణం తగ్గి, వర్షపు నీటి నిల్వ సామర్థ్యం తగ్గడంతో పాటు, భవిష్యత్తులో చెరువు ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అక్రమానికి గురైన శిఖంను స్వాధీనం చేసుకొని, అందులో బోర్లు తొలగించి అద్దులను ఏర్పాటు చేయాలని అక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని రైతులకు తహసిల్దార్ కమలాద్రిని కోరారు. కార్యక్రమంలో రైతులు అంజగౌడ్, యాదగౌడ్, లచ్చాగౌడ్ వెంకటేష్, నరేంధర్, కిరణ్ కమార్ ఉన్నారు.

## అంగన్వాడీ సిబ్బంది సేవలకు ఘన సన్మానం

**పటాన్ చేరు అక్టోబర్ 03 మీ వార్త ప్రతినిధి :**

- 19 అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయమ్మలకు సత్కారం -- చిన్నారులకు పుస్తకాలు, స్నాక్స్ పంపిణీ
- సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా కిష్టారెడ్డిపేటలో ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం





పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మండలం పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలో అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలను ఘనంగా సన్మానించి, అంగన్వాడీ చిన్నారులకు పుస్తకాలు, స్నాక్స్ తదితర సామగ్రిని అందజేసే సేవా కార్యక్రమాన్ని అమీన్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ మండల పరిధిలోని 19 అంగన్వాడీ కేంద్రాలకు చెందిన టీచర్లు, ఆయమ్మలను శాలువాలతో ఘనంగా సన్మానించి, నూతన వస్త్రాలను బహూకరించారు. అలాగే అంగన్వాడీ చిన్నారులకు పుస్తకాలు, స్నాక్స్ ఇతర అవసరమైన సామగ్రిని అందజేశారు. చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేస్తున్న అంగన్వాడీ సిబ్బంది సేవలు అభినందనీయం"కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు విద్య, పోషణ, ఆరోగ్యం, సంరక్షణ అందించడంలో టీచర్లు, ఆయమ్మలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సమాజంలో నిత్యం సేవలందిస్తున్న వారిని గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ..."ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. కిష్టారెడ్డిపేటలో అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలను గుర్తించి ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన అమీన్‌పూర్ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ గారిని అభినందిస్తున్నాను. చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేస్తున్న అంగన్వాడీ సిబ్బందిని గౌరవించడం ఎంతో సంతోషకరమైన విషయం" అని అన్నారు. ఆదెల్లి రవీంద్ర మాట్లాడుతూ...రాష్ట్ర నాయకులు ఆదలి రవీంద్ర మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలను గుర్తించి వారికి గౌరవం కల్పిస్తూ ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. "సమాజంలో నిత్యం సేవ చేస్తున్న వారిని గుర్తించి వారి సేవలకు గౌరవం కల్పించడం మంచి సంప్రదాయం. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలి" అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు మరియు చిన్నారుల కోసం ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. "అంగన్వాడీ సిబ్బంది సేవలను గుర్తించి వారికి సన్మానం చేయడం ద్వారా సమాజం తరఫున వారికి గౌరవం అందించినట్లైంది" అని అన్నారు. అంగన్వాడీ టీచర్ల ఆనందంసన్మానం పొందిన అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ, "మా సేవలను గుర్తించి ఈ విధంగా సన్మానించడం ఎంతో ఆనందంగా ఉంది. శాలువాలతో సత్కరించి నూతన వస్త్రాలు అందించడంతో పాటు మా చిన్నారులకు పుస్తకాలు, స్నాక్స్ అందించడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. మా సేవలను గుర్తించిన ఈర్ల రాజు ముదిరాజ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు" అని తెలిపారు. ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ...పార్టీ నాకు అప్పగించిన బాధ్యతను ప్రజాసేవకు ఉపయోగించుకోవాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాను. మన చుట్టూ ఎంతోమంది నిత్యం సేవ చేస్తుంటారు. వారి సేవలను గుర్తించి గౌరవించడం మన బాధ్యత. అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలు చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేస్తున్న సేవకులు. అందుకే వారి సేవలను గుర్తించి సన్మానించుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది" అని అన్నారు. "ఈ కార్యక్రమం ఒక రోజుకే పరిమితం కాదు. అమీన్‌పూర్ మండల పరిధిలో సమాజంలోని చివరి వ్యక్తి వరకు సేవా కార్యక్రమాలను తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తాను. పార్టీ నాకు కల్పించిన అవకాశాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగిస్తూ, మహిళలు, చిన్నారులు, పేదలు మరియు సమాజంలోని వివిధ వర్గాలకు అండగా నిలిచే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాను" అని ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు. "ప్రజాసేవే లక్ష్యంగా, ప్రతి ఒక్కరి సేవను గుర్తిస్తూ ముందుకు సాగుతాను" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మీనా గౌడ్, జిల్లా ఇన్‌చార్జి శైలజ గౌడ్, జిల్లా నాయకురాలు అనూష, జిల్లా నాయకులు అంజిరెడ్డి, కొండ లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, మండల ఉపాధ్యక్షులు రాజేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మోర్చా అధ్యక్షులు మోహన్ నాయక్, మెహర్ ప్రసాద్, కట్ట గణేష్, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా చిన్నపాగ రాములు

- మెంటేపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం...అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 3 మీ వార్త :




**వనపర్తి జిల్లా న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర దళిత సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మెంటేపల్లి సర్పంచ్ చిన్నపాగ రాములు ఎన్నికైన సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయనను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టిన రాములును ఎమ్మెల్యే అభినందించి, శాలువాతో సత్కరించారు.

రాష్ట్ర బాధ్యతలు మెంటేపల్లి సర్పంచ్‌కు అరుదైన గౌరవం...

తెలంగాణ రాష్ట్ర దళిత సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా చిన్నపాగ రాములు ఎన్నిక కావడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రాములును అభినందిస్తూ, కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగి దళిత సర్పంచుల సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల సమస్యలు, సర్పంచుల హక్కులు, గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన అంశాలను రాష్ట్ర స్థాయిలో ప్రస్తావిస్తూ సర్పంచుల తరఫున పనిచేయాలని ఆకాంక్షించారు...

# క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

మన మీ వార్త అక్టోబర్ 03 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి వరంగల్, అక్టోబర్ 3:



క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహించే ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ కేంద్రాలపై నోటీసులు జారీ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్‌లో శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్, నిబంధనల అమలుపై డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి. రాజా రెడ్డి నివేదిక సమర్పించారు.

కొత్త రిజిస్ట్రేషన్, రెన్యువల్ కోసం వచ్చిన దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. నిబంధనలు పాటిస్తున్న సంస్థలకు అనుమతులు మంజూరు చేయగా, ఫైర్ సేఫ్టీ తదితర అంశాల్లో లోపాలు ఉన్న సంస్థలకు వాటిని సరిచేసుకునేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు.

ఆసుపత్రులు, క్లినిక్స్‌లో వైద్యులు, సిబ్బంది, రిజిస్ట్రేషన్ వివరాలు, అందించే వైద్య సేవలు, ఫీజుల వివరాలను రోగులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని అధికారులు సూచించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, ఫైర్ సేఫ్టీ తదితర నిబంధనలను కూడా తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వై.వి. గణేష్, డీసీపీ కవిత, డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి. రాజా రెడ్డి, ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ వెంకటస్వామి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజమౌళి, ఫైర్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో 250 మెట్రిక్ టన్నుల గోడౌన్ ప్రారంభం





- తీగరాజుపల్లిలో రూ.30 లక్షలతో ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం నిర్మాణానికి శంకుస్థాపన
- సహకార సంఘాల సేవలను సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

మన మీ వార్త అక్టోబర్ 03 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి సంగెం, అక్టోబర్ 3:



సంగెం మండలంలో సహకార సంఘాలు, మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు.

ఇందులో భాగంగా రామచంద్రపురం గ్రామంలో ఎఫ్ఎస్‌సీఎస్ కాపులకనపర్తి సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్‌ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సొసైటీ పాలక మండలి సభ్యులు చక్కగా పనిచేస్తున్నారని అభినందించారు. సొసైటీ ద్వారా సభ్యులకు అందుబాటులో ఉన్న వివిధ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సహకార సంఘాల ద్వారా సభ్యుల ఆర్థిక అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని కోరారు. మహిళలకు ఉపాధి, అదనపు ఆదాయ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో పాల ఉత్పత్తి, పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు, సొసైటీ సభ్యులు ఈ సదుపాయాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో సహకార రంగం అభివృద్ధికి, వివిధ కార్యక్రమాల అమలుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అందిస్తున్న సహకారం, ప్రోత్సాహాన్ని ఎమ్మెల్యే అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు, సభ్యులకు అందుతున్న సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నూతనంగా నిర్మించిన గోడౌన్‌ను రైతులు, సొసైటీ సభ్యులు సద్వినియోగం చేసుకుని తమ వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరుచుకోవాలని సూచించారు. సహకార సంఘాల బలోపేతానికి పాలక మండలి సభ్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.అనంతరం సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామంలో SERP , DRDA, మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో VB-G RAM G గ్రాంట్ ద్వారా రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శంకుస్థాపన చేశారు.కార్యక్రమాల్లో జిల్లా సహకార అధికారి నీరజ (DCO), జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ ( DAO), సంగెం తహసిల్దార్ రాజకుమార్, మండల అభివృద్ధి అధికారి రమేష్ ( MPDO),SERP, DRDAఅధికారులు, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, సొసైటీ పాలక మండలి సభ్యులు, సిబ్బంది, రైతులు, సొసైటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

- పోతారం చౌరస్తా వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొన్న స్కూటీ

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్(3):



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన శివ్వంపేట మండలం శభాష్‌పల్లి గ్రామంలో శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన మహమ్మద్ షామీర్ (19) సుమారు తొమ్మిదేళ్ల క్రితం బతుకుదెరువు కోసం తన తల్లిదండ్రులతో కలిసి శివ్వంపేట మండలం శభాష్‌పల్లికి వచ్చి స్థిరపడ్డాడు.తండ్రి మృతి చెందడంతో కుటుంబ బాధ్యతలు చేపట్టిన షామీర్ ఇళ్లలో టైల్స్ వేసే పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.

రోజువారీ పనుల్లో భాగంగా శుక్రవారం దొంతి గ్రామంలో టైల్స్ పని ముగించుకున్న అనంతరం రాత్రి సుమారు 10 గంటల సమయంలో స్కూటీపై శభాష్‌పల్లిలోని తన ఇంటికి బయలుదేరాడు. నర్సాపూర్--తూప్రాన్ జాతీయ రహదారిపై పోతారం చౌరస్తా సమీపంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనుక నుంచి స్కూటీతో ఢీకొన్నాడు.ఈ ప్రమాదంలో షామీర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో అతడిని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ రాత్రి సుమారు 11 గంటల సమయంలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.ఘటనతో శభాష్‌పల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

కాసిపేట, అక్టోబర్ 03 (మన మీ వార్త మండల ప్రతినిధి):



మండలంలోని సోమగూడెం-కె గ్రామపంచాయతీ పరిధిలోని లంబడితండ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ చైతన్య ప్రవీణ్ నాయక్ విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు యూనిఫాంలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆత్రం వరలక్ష్మి, మమత, స్వయం సహాయక సంఘం గ్రామ సంస్థ ప్రతినిధి సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేగులగూడ ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం సస్పెండ్

- సీఆర్టీ బదిలీ

కాసిపేట, అక్టోబర్ 03 (మన మీ వార్త మండల ప్రతినిధి):

మండలంలోని రేగులగూడ ఆశ్రమ పాఠశాలలో బియ్యం తరలింపునకు సంబంధించిన వ్యవహారంపై డీటీడీవో సురేశ్ చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనపై విచారణ అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయడంతో పాటు, మరో సీఆర్టీని బదిలీ చేసినట్లు సమాచారం.ఇటీవల ఆశ్రమ పాఠశాల నుంచి బియ్యం తరలిస్తున్న దృశ్యాలు వెలుగులోకి రావడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. దీనిపై అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. అయితే బియ్యం తరలింపు వెనుక పూర్తి వివరాలు, మరిన్ని చర్యలపై అధికారుల నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

## వరంగల్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్న నేపథ్యంలో

మన మీ వార్త అక్టోబర్ 03 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:



ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చేపడుతున్న పనులకు అనుగుణంగా ఏర్పాటు చేయాల్సిన ప్రత్యామ్నాయ రోడ్లపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.
సమీక్షలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, ఆర్డీవో సుమ, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ సురేష్, ఈఈ రాజేందర్, ఇరిగేషన్ ఎస్‌ఈ రామ్ ప్రసాద్, ఈఈ కిరణ్ కుమార్, డీఈ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ఎన్‌ఐటీ ఆర్‌అండ్ డీ కార్యకలాపాలను పరిశీలించిన కలెక్టర్

మన మీ వార్త అక్టోబర్ 03 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి :





గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ఎన్‌ఐటీ వరంగల్ లో జరుగుతున్న పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ ) కార్యకలాపాలు, సాంకేతిక నిపుణుల సేవలను వినియోగించుకునే అవకాశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయి శనివారం పరిశీలించారు.

గ్రేటర్ వరంగల్‌లో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, నిపుణుల సహకారం ఏయే రంగాల్లో పొందవచ్చనే అంశాలపై ఎన్‌ఐటీ ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అంశాలపై చర్చించారు. ఎన్‌ఐటీలో నిర్వహించిన డ్రోన్ సర్వే విధానం, డ్రోన్ డేటాను జీఐఎస్‌తో అనుసంధానం చేసే ప్రక్రియ, సర్వేలో వినియోగించే సాంకేతికత, డేటా రిజల్యూషన్ తదితర అంశాలను కలెక్టర్, జిడబ్ల్యూఎంసి ప్రత్యేక అధికారి పరిశీలించారు. గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, నగర భౌగోళిక పరిస్థితులు, మౌలిక వసతుల ప్రణాళికలో ఈ సాంకేతికతను ఏ విధంగా వినియోగించుకోవచ్చనే వివిధ అంశాలను నిట్ ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్‌ఈ రాజ్ కుమార్, ఈఈలు రవికుమార్, మహేందర్, మాధవి, సీపీ రవీంద్ర రెడేకర్, ఐటీ మేనేజర్ రమేష్, నిట్ ప్రొఫెసర్ శశి, వివిధ విభాగాల ప్రొఫెసర్లు, పీహెచ్‌డీ స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయాల్లో 9, 11వ తరగతుల ప్రవేశాలకు దరఖాస్తు గడువు అక్టోబర్ 15 వరకు పెంపు

**మన మీ వార్త అక్టోబర్ 03 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:**

దేశవ్యాప్తంగా ఉన్న జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2027--28 విద్యా సంవత్సరానికి గాను 9వ మరియు 11వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి నిర్వహిస్తున్న "లేటరల్ ఎంట్రీ సెలెక్షన్ టెస్ట్--2027" (JNV LEST-2027) ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును అక్టోబర్ 15, 2026 వరకు పొడిగించినట్లు నవోదయ విద్యాలయ సమితి జవహర్ నవోదయ విద్యాలయం, మామూనూర్, వరంగల్ ప్రిన్సిపాల్ టి రమేష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యాలయాల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులను సమర్థవంతంగా వినియోగించుకోవడంలో భాగంగా ఈ ఖాళీ సీట్లను భర్తీ చేస్తున్నారని, జదీూజు అనుబంధం,NCERT పాఠ్యప్రణాళికతో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత నివాస విద్యను అందించడం నవోదయ పాఠశాలల ప్రత్యేకత అని పేర్కొన్నారు.

అర్హతల వివరాలు:

**- 9వ తరగతి ప్రవేశానికి:**

శీ వయోపరిమితి: విద్యార్థి 01-05-2012 నుండి 31-07-2014 మధ్య జన్మించి ఉండాలి (రెండు తేదీలూ వర్తిస్తాయి).

శీ విద్యార్హత: ప్రస్తుతం (2026--27 విద్యా సంవత్సరంలో) సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 8వ తరగతి చదువుతూ ఉండాలి.

**- 11వ తరగతి ప్రవేశానికి:**

శీ వయోపరిమితి: విద్యార్థి 01-06-2010 నుండి 31-07-2012 మధ్య జన్మించి ఉండాలి.

శీ విద్యార్హత: ప్రస్తుతం (2026--27 విద్యా సంవత్సరంలో) సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 10వ తరగతి చదువుతూ ఉండాలి.

**ముఖ్యమైన వివరాలు & రిజర్వేషన్లు**

- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15-10-2026
- ఎంపిక పరీక్ష తేదీ: 10-04-2027
- సీట్ల కేటాయింపు: మొత్తం సీట్లలో 75% గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, 25% పట్టణ ప్రాంత విద్యార్థులకు కేటాయించబడతాయని (చదువులో ఏ కొద్ది భాగమైనా మున్సిపాలిటీ/కార్పొరేషన్ పరిధిలోని పాఠశాలలో చదివితే పట్టణ విద్యార్థిగా పరిగణిస్తారు).
- నిబంధనల ప్రకారం SC, ST, దివ్యాంగులు (PH) మరియు బాలికలకు ప్రత్యేక రిజర్వేషన్లు వర్తిస్తాయని అన్నారు.

అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు నవోదయ విద్యాలయ సమితి అధికారిక వెబ్‌సైట్ ద్వారా 9వ మరియు 11వ తరగతులకు ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న లింక్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చునని మరింత సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించగలరని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## పాముల పట్ల ప్రజలకు అవగాహన..

- వన్యప్రాణుల సంరక్షణకు బలమైన అడుగు!
- శాంతివనం అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో ప్రత్యేక కార్యక్రమం
- లిఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సహకారంతో పాముల సంరక్షణపై ప్రత్యేక అవగాహన

**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 03 (మన మీ వార్త):**




వన్యప్రాణివారోత్సవాలు--2026లో భాగంగా మేడిపల్లి ఉప్పల్ రేంజ్ పరిధిలోని శాంతివనం అర్బన్ ఫారెస్ట్ పార్క్లో స్నేక్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాముల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.పాముల జాతులు, వాటి జీవన విధానం, పాములను చూసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాముకాటుకు గురైన సమయంలో చేపట్టాల్సిన తక్షణ చర్యలపై నిపుణులు వివరించారు. పాములను చంపకుండా వాటి సంరక్షణకు సహకరించాలని సూచించారు. పాములు పర్యావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.వన్యప్రాణుల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని, ప్రజల్లో అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు.అటవీ శాఖ సిబ్బంది, ప్రకృతి ప్రేమికులు, స్థానికులు కార్యక్రమంలో పాల్గొని పాముల సంరక్షణపై అవగాహన పెంచుకున్నారు.

## నాణ్యమైన విత్తనాలను వాడండి

- నాణ్యమైన విత్తనంతోనే మంచి పంట
- భూసారాన్ని బట్టి పంటలు సాగు చేయాలి
- తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు
- నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని, భూసారానికి అనుగుణంగా పంటలు సాగు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు సూచించారు.

**పరకాల ప్రతినిధి మీ వార్త :**



హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్లో శనివారం ప్రముఖ వ్యవసాయ సంస్థల ఆధ్వర్యంలో రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భూసార పరీక్షలు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విత్తనాల ఎంపిక, ఏ నేలలో ఏ పంట సాగు చేయాలి, పంటల వివిధ దశల్లో ఏ సమయంలో ఎలాంటి మందులను పిచికారీ చేయాలి తదితర అంశాలపై వ్యవసాయ పరిశోధకులు, నిపుణులు రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ నాణ్యమైన విత్తనాలు, సరైన సాగు విధానాలను ఎంచుకోవాలని సూచించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగూర్ల వెంకటేశ్వర్లు రైతులతో మాట్లాడి పంటల సాగులో శాస్త్రీయ పద్ధతుల ప్రాధాన్యాన్ని వివరించారు. పరకాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రైతులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# గౌరవెల్లి ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ సమీక్ష

- భూసేకరణ, ఆర్అండ్ఆర్, పర్యావరణ అనుమతులు, కాలువల పనులు, సవరించిన అంచనాలపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం

**మన మీ వార్త అక్టోబర్ 03 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి హైదరాబాద్:**



గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు పనుల పురోగతిపై సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం (R&R), పర్యావరణ అనుమతులు, సవరించిన అంచనాలు, కాలువల పనులు, నీటి నిల్వలు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా వివరించారు.

2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి చేతుల మీదుగా గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది. 2013 నాటికి సుమారు 57 శాతం పనులు పూర్తయ్యాయి. అనంతరం వివిధ పరిపాలనా కారణాలతో భూసేకరణ ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంది.

2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవెల్లి ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి, గణనీయమైన పురోగతి సాధించినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. మిగిలిన భూసేకరణను కూడా వేగవంతం చేసి ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.

గౌరవెల్లి రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.17 లక్షల చొప్పున పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రులు సూచించారు.వివాహిత కుమార్తెలకు పునరావాస ప్రయోజనాలు, పాత మరియు కొత్త ముంపు ప్రాంతాల పరిధిలోని కుటుంబాలకు సంబంధించిన అంశాలను కూడా సమావేశంలో సమీక్షించారు.

గౌరవెల్లి కాలువలకు సంబంధించిన భూసేకరణ పురోగతిని కూడా మంత్రులు సమీక్షించారు. ఇప్పటికే పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసి, లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. మిగిలిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి కాలువల పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని మంత్రులు ఆదేశించారు.

గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన తాజా పర్యావరణ అనుమతుల అంశంపై సమావేశంలో చర్చించారు. సంబంధిత కేంద్ర సంస్థల మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన తాజా పర్యావరణ అనుమతులు పొందేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని వివరించారు.

భూసేకరణ, పునరావాసం, ధరల పెరుగుదల తదితర కారణాల నేపథ్యంలో గౌరవెల్లి రిజర్వాయర్, కాలువలకు సంబంధించిన సవరించిన అంచనాలను ప్రభుత్వానికి సమర్పించినట్లు అధికారులు తెలిపారు.

మిగిలిన పనులకు పరిపాలనా అనుమతులు పొందిన అనంతరం టెండర్ల ప్రక్రియ చేపట్టనున్నట్లు సమావేశంలో వెల్లడించారు. ఎంఎంఆర్ ప్యాకేజీ-3 పనులకు సంబంధించిన సవరించిన అంచనాలు, అదనపు నిర్మాణాల ప్రతిపాదనలు, భవిష్యత్ కార్యాచరణపై కూడా సమీక్ష జరిగింది.

అవసరమైన పర్యావరణ అనుమతులు, ఇతర ప్రభుత్వ అనుమతులు పొందిన వెంటనే గౌరవెల్లి రిజర్వాయర్ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పెండింగ్ అంశాలను నీటిపారుదల, రెవిన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు.

భూసేకరణ, పునరావాసం, అనుమతులు తదితర అంశాల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుని ప్రాజెక్టు పనులను నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేసే దిశగా ముందుకు సాగాలని మంత్రి స్పష్టం చేశారు.

సమావేశంలో నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ. శ్రీధర్, భూసేకరణ - పునరావాస కమిషనర్ శివకుమార్ నాయుడు, ఈఎన్‌సీ జనరల్ రమేష్ బాబు, ఈఎన్‌సీ ఓఎం మధుసూదన్ రావు, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్‌తో పాటు మూడు జిల్లాలకు చెందిన అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హన్మకొండ ప్రమాదంలో మృతి చెందిన లింగాల కేదారి కుటుంబానికి రూ.10 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

- ఉద్యమకారులను గుర్తించి అండగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**మన మీ వార్త అక్టోబర్ 03 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:**

ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన లింగాల కేదారి, పుష్పలత దంపతుల కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరు చేసిన రూ.10 లక్షల ఆర్థిక సాయం చెక్కును శనివారం అందజేత వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కేదారి కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి చెక్కును అందజేసి, కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆనాటి ఉద్యమకారులకు ఆపన్నహస్తం అందిస్తూ అండగా నిలిచిన లింగాల కేదారి సేవలను తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం గుర్తించి, ఆయన కుటుంబానికి ఆర్థిక చేయూత అందించిందని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ సమయంలో పోరాడిన ఉద్యమకారులను ప్రజా ప్రభుత్వం గౌరవిస్తుందని, రానున్న రోజుల్లోనూ ఉద్యమంలో పాల్గొని పోరాటం చేసిన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తుందని అన్నారు.

కేదారి కుటుంబం ప్రస్తుత కష్టకాలంలో తాను వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటానని, తన వంతుగా కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్యే నాయిని భరోసా ఇచ్చారు. బాధిత



కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి, ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ములుగు జిల్లా నాణ్యతతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

- జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన
- గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ ఐఏఎస్.

**మన మీ వార్త అక్టోబర్ 03 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం గోవిందరావుపేట మండలం బుస్సాపూర్, తాడ్వాయి మండలం మేడారం, వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామపంచాయతీల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

వివిధ దశల్లో ఉన్న నిర్మాణ పనులను పరిశీలించి, పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం సకాలంలో ఖాతాల్లో జమ అవుతోందా అని ఆరా తీశారు. ఆర్థిక సాయం సకాలంలో అందుతోందని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్మాణ పనులు పారదర్శకంగా జరుగుతున్నాయని లబ్ధిదారులు వివరించారు.






ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ, రెండవ విడతలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, గుడిసెల్లో నివసిస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బిల్లుల మంజూరు విషయంలో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయకుండా, సకాలంలో వారి ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల మంజూరు కోసం లబ్ధిదారులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించవద్దని, అర్హత ఆధారంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మిగిలిన పనులను వేగవంతం చేసి, ఇళ్లను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, హౌసింగ్ పి.డి. కృష్ణ ప్రసాద్, స్థానిక తహసీల్దార్లు, హౌసింగ్ శాఖ ఏ ఈ లు, ఆయా గ్రామాల సర్పంచులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు

**మన మీ వార్త అక్టోబర్ 03 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:**

జర్నలిస్టులకు డబల్ బెడ్ రూంలు, హెల్త్ కార్డులు, ట్రైన్ పాస్ లు త్వరగా పంపిణి చ్చేయ్యాలంటూ శనివారం రోజున సాయంత్రం జనరల్ సెక్రటరీ మట్ట దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యాశారదగ కు వినతి పత్రం అందచేశారు.



# సింగోటం లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే మేఘారెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు





- కృష్ణపక్ష అష్టమి సందర్భంగా స్వామివారి దర్శనం
- వనపర్తి నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 3 మీ వార్త**

**సింగోటం న్యూస్ :**

కృష్ణపక్ష అష్టమి, ఆర్ద్ర నక్షత్రం సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కుటుంబ సమేతంగా సింగోటంలోని తమ ఇంటి దైవమైన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే సతీమణి శారదారెడ్డి, కుమారుడు నవనీత్‌రెడ్డితో కలిసి ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటి దైవం సన్నిధిలో ఎమ్మెల్యే కుటుంబం, లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు వేద బ్రాహ్మణులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక అర్చనలు...**

స్వామివారి దర్శనం అనంతరం ఆలయంలోని అమ్మవారి సన్నిధిలో కూడా ప్రత్యేక అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వేద బ్రాహ్మణులు మంత్రోచ్ఛారణలతో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.

**ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు...**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీనరసింహస్వామి కృపాకటాక్షాలతో వనపర్తి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో,



ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో వనపర్తి మరింత అభివృద్ధి చెందాలి -- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...

# అంగన్‌వాడీ టీచర్ల సేవలు అభినందనీయం

- చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం: చందుపట్ల కీర్తి రెడ్డి

**పరకాల ప్రతినిధి మన మీ వార్త రేగొండ:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవ సంకల్ప్ అభియాన్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపురెడ్డిపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ 1, 2 కేంద్రాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి గారు మాజీ జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి పాపన్న హాజరయ్యారు.

ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యం, ప్రాథమిక విద్య, పోషకాహారం కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయా కార్యకర్తలను చందుపట్ల కీర్తి రెడ్డి గారు శాలువాలతో సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ




సిబ్బంది చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య విషయంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. సమాజంలో ఆరోగ్యకరమైన తరాన్ని తీర్చిదిద్దడంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయా కార్యకర్తల సేవలు ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి, పోషకాహార కార్యక్రమాలకు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కీర్తి రెడ్డి గారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చిన్నారులకు సరైన పోషకాహారం అందించడం, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఆమె అన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు మహిళా మోర్చా జిల్లా ఇంచార్జ్ ఉషారాణి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ గాలిఫ్ గ్రామ సర్పంచ్ మడతనపల్లి కుమారస్వామి నాయకులు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండారి రవి మండల ఉపాధ్యక్షులు సర్వ్ కుమారస్వామి బూత్ అధ్యక్షులు కం వార్డు నెంబర్ 6 వా బుద్ధి రెడ్డి గోవర్ధన్ రెడ్డి ఉప సర్పంచ్ మేడిపల్లి లక్ష్మీ అశోక్ వార్డు సభ్యులు పంచగిరి కిషన్ పిట్ట ఐలయ్య రాగుల మహేందర్ చింతల బుచ్చిరెడ్డి మై భారత్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాదులో నిర్వహించే ఎస్ ఎఫ్జాతీయ ప్రతినిధులసభను విజయవంతం చేయండి

- మడిపల్లి శ్యామ్ మాదిగ
- ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**

పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి రేగొండ మండల కేంద్రం ఎం పి డి ఓఆఫీస్ ఆవరణంలో అత్యవసర ఎం ఆర్ పి ఎస్.ఎం.ఎస్.పి మండల సమావేశం బొట్ల రమేష్ మాదిగ రేగొండ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించగా

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడిపల్లిశ్యామ్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించడానికి గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో 30 ఏళ్ల పోరాటం కొనసాగించామని అందువల్ల వర్గీకరణ ఫలాలు వృధాగా పోకుండా విద్యా ఉద్యోగ రంగాలలో ఎస్సీ వర్గీకరణ వల్ల



9 %శాతం ఫలితాలను సంపూర్ణంగా అందుకునే విధంగా విద్యార్థులు నిరుద్యోగులు తమ నైపుణ్యాన్ని సామర్థ్యాన్ని పెంచుకోవాలని అన్నారు మాదిగ విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకు వెళ్లడానికి మేధస్సును విజ్ఞానాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు అదేవిధంగా మాట్లాడుతూ అక్టోబర్ 6న చలో ఉస్మానియా యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల మహాసభను విజయవంతం చేయాలని అన్నారు ..

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ జిల్లా నాయకులు , కొండమల్ల విష్ణు,మాదిగ నిరపటి అశోక్ మాదిగ , ఎం ఎస్ పి మండల అధ్యక్షులు కొండమల్ల ఐలయ్య మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల అధికార ప్రతినిధి సావటి సంతోష్ మాదిగ ఎం ఎస్ పి మండల అధికార ప్రతినిధి జూపాక స్వామి మాదిగ పెండల శంకర్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కాజీపేట రమేష్ మాదిగ. పెండల కిరణ్ మాదిగ సామాజిక ఉద్యమం వందనాలతో..ఎం ఆర్ పి ఎస్.ఎం.ఎస్.పిమండల అధ్యక్షులు బొట్ల రమేష్ మాదిగ కొండమల్ల ఐలయ్య మాదిగ..

# వృద్ధురాలి హత్య, దోపిడీ కేసులో నిందితుడి అరెస్ట్

- బంగారు పుస్తెలు, హత్యకు ఉపయోగించిన ఇనుపరాడ్ స్వాధీనం

**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

**హనంకొండ జిల్లా పరకాల:**

పట్టణంలోని ఆకులవాడలో వృద్ధ మహిళపై దాడి చేసి హత్య చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రెండు బంగారు పుస్తెలతో పాటు హత్యకు ఉపయోగించిన ఇనుపరాడ్, రక్తపు మరకలున్న దుస్తులను స్వాధీనం చేసుకున్నారు.

పరకాల ఏసిపి సతీష్ బాబు వివరాల ప్రకారం.. ఆకులవాడలో వృద్ధ మహిళలపై దాడి, హత్యకు సంబంధించి పరకాల పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 291/2026 కింద బి ఎన్ ఎస్ సెక్షన్లు 103(1), 109(1), 329(4) ప్రకారం కేసు నమోదైంది. పరకాల ఇన్‌స్పెక్టర్ ఏ. ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం వెల్లంపల్లి రోడ్డులోని మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లే మార్గంలో పోలీసులు




పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా అతడిని పట్టుకుని విచారించారు. నిందితుడు తన పేరు నేరెళ్ల రమేష్ (38), తండ్రి సదయ్య, రజక, సెంట్రింగ్ కార్మికుడు, రాంనగర్ కు చెందిన వ్యక్తిగా తెలిపినట్లు పేర్కొన్నారు.

అతని వద్ద ఉన్న రెండు బంగారు పుస్తెలను చూపిస్తూ ఆకులవాడలో జరిగిన హత్య, దోపిడీకి తానే పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. పంచుల సమక్షంలో విచారించగా.. మద్యానికి బానిసై, భార్య తనను వదిలి వెళ్లడంతో దొంగతనాలకు అలవాటు పడ్డానని నిందితుడు చెప్పినట్లు పోలీసులు పేర్కొన్నారు.

సెప్టెంబర్ 30వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఆకులవాడలో వృద్ధ మహిళలు ఒంటరిగా నివసిస్తున్న ఇంట్లోకి పైకప్పు ద్వారా ప్రవేశించగా, తనను చూసి వారు కేకలు వేయడంతో పక్కనే ఉన్న ఇనుపరాడ్‌తో వారిపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో కోడెల సుగుణ మృతి చెందగా, కోడెల లసుమక్క తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం వారి వద్ద నుంచి రెండు బంగారు పుస్తెలు, రూ. 1,000 నగదు తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు.

నిందితుడి నుంచి సుమారు 2 గ్రాముల బరువున్న బంగారు పుస్తెలు, విలువ సుమారు రూ. 30 వేలుగా పోలీసులు తెలిపారు. నిందితుడి ఇంటి వద్ద అతడు చూపించిన ప్రదేశంలో హత్యకు ఉపయోగించిన ఇనుపరాడ్‌తో పాటు రక్తపు మరకలున్న ఆకుపచ్చ రంగు షర్టు, నీలం రంగు జీన్స్ ప్యాంట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చాకచక్యంగా చేదించిన ఎస్ హెచ్ ఓ ప్రవీణ్ కుమార్ ఎస్సైలు పవన్ రఘుపతి లను పరకాల ఎస్ఐ సతీష్ బాబు అభినందించారు. వారికి తగిన రివార్డును వరంగల్ పోలీస్ కమిషనర్ అందివనున్నట్లు పేర్కొన్నారు.

## కుల అభివృద్ధి కోసం... తండ్రి జ్ఞాపకార్థం... డా. పూజారి రమణ గారి ఒక మహత్తర సంకల్పం

- కోకాపేట పెరిక భవన నిర్మాణానికి
- రూ.5 లక్షల విరాళం ప్రకటన
- గతంలో మూడు, ప్రస్తుతం మరో లక్ష, మొత్తం రూ.4 లక్షలు అందజేసిన డాక్టర్ పూజారి రమణ

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**

హైదరాబాద్ కోకాపేట విరాల దాత మంచిర్యాలకు చెందిన ప్రముఖ వైద్యులు, అలేఖ్య స్కిన్ అండ్ ఇ ఎన్ టి హాస్పిటల్ అధినేత, మన కులబంధువు డాక్టర్ పూజారి రమణ - అన్నపూర్ణ గార్లు కుల సమాజం పట్ల తనకున్న అపారమైన అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు.

తన తండ్రి స్వర్గీయ పూజారి లక్ష్మీనారాయణ గారి జ్ఞాపకార్థం కోకాపేటలో నిర్మాణమవుతున్న పెరిక ఆత్మగౌరవ భవనానికి గతంలోనే రూ. 5 లక్షల సహాయం అందిస్తానని ప్రకటించిన డాక్టర్ రమణ , ఇప్పటికే రూ. 3 లక్షలు అందజేయగా, నేడు మంచిర్యాలలో మరో రూ. 1 లక్ష రూపాయల చెక్ ను రాష్ట్ర సంఘం అధ్యక్షులు గటిక విజయ్ కుమార్ గారికి,కుల బంధువుల సమక్షంలో అందించారు. దీనితో ఇప్పటివరకు మొత్తం రూ. 4 లక్షల సహాయాన్ని వారు అందించినట్లు అయ్యింది.

తండ్రి జ్ఞాపకాన్ని కేవలం హృదయంలోనే కాకుండా...కుల సమాజానికి ఉపయోగపడే ఒక మహత్తర నిర్మాణంతో చిరస్థాయిగా నిలిపే ప్రయత్నం నిజంగా అభినందనీయమని అధ్యక్షులు గటిక విజయ్ కుమార్ అన్నారు.

ఇలాంటి సేవామూర్తులు, సమాజాభిమానులు, విశాల హృదయులు ముందుకు వస్తున్న కొద్దీ కోకాపేటలో మన పెరిక ఆత్మగౌరవ భవనం మరింత వేగంగా సాకారం అవుతుంది.

ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, నిర్మాణ కమిటీ చైర్మన్ చుంచు ఉషన్న, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బొడ్డు శంకర్, పెరిక విద్యార్థి వసతిగృహం ప్రధాన కార్యదర్శి అచ్చా రఘుకుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గాండ్ల చంద్రశేఖర్, బోడపుంటి ప్రకాష్, మంచిర్యాల జిల్లా గౌరవాధ్యక్షులు పెట్టెం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి డా. చుంచు రాజ్ కిరణ్, కార్పొరేటర్ లగిశెట్టి రాజయ్య, బియ్యాల లక్ష్మణ్, కారుకూరి చంద్రమౌళి, మోటపలుకుల తిరుపతి, వడ్డే రాజమౌళి, సింగతి మురళి, కందుల పోచయ్య, నెల్కి మల్లేశం, దుండె రాజేందర్ తదితరులు పాల్గొని డాక్టర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గందే జగత్ లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన

- డా. సిరంగి సంతోష్ కుమార్

**పరకాల ప్రతినిధి మన మీ వార్త :**



పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గందే రవి తల్లిగారు స్వర్గీయ గందే జగత్ లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.

విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు డా. సిరంగి సంతోష్ కుమార్ గందే జగత్ లక్ష్మి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ సందర్భంగా డా. సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, స్వర్గీయ గందే జగత్ లక్ష్మి మృతి వారి కుటుంబానికి తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, జిల్లా కోశాధికారి ఎర్రం రామన్న, పట్టణ ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, నాయకులు సాదా మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డుగా ఉన్న కంపచెట్లు తొలగింపు

- 9వ వార్డు బోనమ్మతండాలో కౌన్సిలర్ విభూతి మహేశ్వరి చొరవ

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 3 మీ వార్త**

**వనపర్తి జిల్లా న్యూస్ :**

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు బోనమ్మతండాలో రోడ్డుకు అడ్డుగా ఉన్న కంపచెట్లు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేపట్టారు. స్థానిక




ప్రజల సమస్యను 9వ వార్డు కౌన్సిలర్ కుమారి విభూతి మహేశ్వరి దృష్టికి తీసుకురాగా, ఆమె వెంటనే స్పందించి సంబంధిత మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రమేష్, మున్సిపల్ కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వర రెడ్డిలకు సమస్యను వివరించి, బోనమ్మతండాకు జేసీబీ, మున్సిపల్ జవాన్లు, సిబ్బందిని పంపించాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి సిబ్బందిని పంపడంతో రోడ్డుకు అడ్డుగా ఉన్న కంపచెట్లను జేసీబీ సహాయంతో తొలగించారు. అలాగే మురుగు కాలువలో చెత్త పేరుకుపోవడంతో మురికి నీరు సక్రమంగా వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో కాలువలోని చెత్తను తొలగించారు. జేసీబీ, ట్రాక్టర్ సహాయంతో అవసరమైన చోట మొరం వేయించి రాకపోకలకు, పారిశుద్ధ్యానికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో



కౌన్సిలర్ తండ్రి, 8వ వార్డు మాజీ కౌన్సిలర్ విభూతి నారాయణ, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, సీనియర్ నాయకులు చీర్ల రాములు, పూల్యా నాయక్, రాంజీ నాయక్, దస్తగిరి, రాము నాయక్, రమేష్ నాయక్, రాజు నాయక్, శంకర్ నాయక్ తదితరులతో పాటు మున్సిపల్ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు...

## అమెరికాలో విషాదం..

## అనారోగ్యంతో నల్గొండ యువతి మృతి

**మిర్యాలగూడ :** ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలుగు యువతి తీవ్ర అనారోగ్యానికి గురై దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందింది. క్యాన్సర్ మహమ్మారితో పోరాడి కన్నుమూసింది. నల్గొండ జిల్లా వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన బాధితురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. పీఏసీఎస్ సల్కునూరు మాజీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కందిమల్ల లక్ష్మిరెడ్డి, పద్మ దంపతుల చిన్న కుమార్తె మాన్విత రెడ్డి (26) హైదరాబాద్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఉన్నత చదువుల కోసం 2023లో అమెరికా వెళ్లింది. స్నేహితులతో కలిసి ఉంటూ ఎంఎస్ పూర్తి చేసింది. ఈ క్రమంలో ఆమె అనారోగ్యానికి గురైంది. సెప్టెంబర్ 4న అకస్మాత్తుగా తీవ్ర గొంతు నొప్పితో అనారోగ్యానికి గురికావడంతో స్నేహితులు ఆమెను బాల్టిమోర్‌లోని దవాఖానలో చేర్పించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమెకు నాలుగో దశ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారించారు. సెప్టెంబర్ 13న చికిత్స కోసం దవాఖానలో ఇన్ పేషెంట్‌గా చేర్చుకున్నారు. అప్పటి నుంచి ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అక్టోబర్ 1న మాన్వితారెడ్డి మృతిచెందింది.

## ఇద్దరు పిల్లలతో కలిసి బావిలో దూకి తల్లి ఆత్మహత్య

**వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో విషాద ఘటన**

**వికారబాద్** మాటుగూడలో కుటుంబ కలహాల నేపథ్యంలో శుక్రవారం ఉదయం భర్త రాజుతో గొడవ పడి కూతురు జనశ్రీ (8), కుమారుడు సాకేత్ (4)లను తీసుకుని ఇంట్లో నుంచి వెళ్లిపోయి సోమనుర్తి శివారులోని వ్యవసాయ బావిలో దూకి శవమై భార్య మమత (30) కనిపించింది. ఇద్దరి మృతదేహాలను బయటకు తీయగా, సాకేత్ కోసం పోలీసులు గాలిస్తుననారు.

## శ్రీసిటీలో ఘోర ప్రమాదం.. నలుగురు మృతి

తిరుపతి : తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ఓ పరిశ్రమలో శనివారం భారీ పేలుడు సంభవించింది. టిల్ హెల్త్కేర్ పరిశ్రమలో బాయిలర్ ఒక్కసారిగా పేలడంతో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. పరిశ్రమలోని నిర్మాణాలు, ఇనుప సామగ్రి, పైపులు, ఇతర పరికరాలు దెబ్బతిన్నాయి. ఘటనాస్థలంలో భారీగా శిథిలాలు చెల్లాచెదురుగా పడ్డాయి. శిథిలాల కింద పలువురు కార్మికులు చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో మృతిచెందిన వారు, గాయపడిన వారి వివరాలు, వారి స్వస్థలాలు, క్షతగాత్రుల పరిస్థితిపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది. అలాగే బాయిలర్ పేలుడుకు గల అసలు కారణం ఏమిటన్న దానిపై అధికారులు పరిశీలన చేస్తున్నారు.

## చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభించిన సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన

**హైదరాబాద్** మన చేనేతకళలను మనమే ప్రోత్సహించాలని, చేనేత వస్త్రాలు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా భాధ్యతగా ధరించాలని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి.సృజన అన్నారు. శ్రీనగర్ కాలనీ సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరుతో ఏర్పాటుచేసిన చేనేత వస్త్రప్రదర్శనను ఆమె ప్రారంభించారు. దసరా, బతుకమ్మ, దీపావళితో పాటు పలు శుభకార్యాలకు అనువుగా ఇక్కడ చేనేత కళాకారుల చీరలు కొలువుదీరాయని, చేనేత కళాకారులకు మరింత ఆదరణ లభించాలని ఆకాంక్షించారు. సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా చేనేత వస్త్రకళలు నిలుస్తాయని, భారతీయ వస్త్రాలకు అంతర్జాతీయంగా ప్రాచుర్యం ఉందన్నారు. చేనేతకారులకు మరింత ప్రోత్సాహం అందించడానికి, వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరాలనే సదుద్దేశంతో ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటుచేసిన నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్‌కుమార్‌ల కృషిని అభినందించారు. వస్త్రప్రదర్శనలోని వస్త్రాలను తిలకించి చేనేతకారులను ప్రశంశించారు. ప్రముఖ నగరాలకు చెందిన చేనేతకారులు తమ ఉత్పత్తులైన సిల్క్, కాటన్, డిజైనరీ వస్త్రాలను సుమారుగా 80స్టాల్స్ ప్రదర్శిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల11వరకు ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు.

## హ్యాండీ క్రాఫ్ట్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ :** దేశంలోని వివిధ రాష్ట్రాల సంప్రదాయ చేనేత వస్త్రాలు, హస్తకళలను ఒకే చోటఅందుబాటులో ఉంచడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు .హైదరాబాద్ మోతీ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్ లూమ్ అండ్ హ్యాండీ క్రాఫ్ట్ మేళాను నిర్వహకులతో కలిసి ఆయన ప్రారంభించారు. చేనేత కళాకారులు తయారు చేసిన వస్త్ర ఉత్పత్తులు, హస్తకళాకారులు తయారు చేసిన హ్యాండీ క్రాఫ్ట్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు.దసరా, బతుకమ్మ, దీపావళి పండుగలను పురస్కరించుకుని మంగళగిరి ,ఉప్పాడ, వెంకటగిరి ,భాగల్ పూర్ శారీస్ తో పాటు డిజైనర్ వేర్ ఉత్పత్తులు ఇక్కడ అందుబాటులో ఉంచామని నిర్వహకులు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ వచ్చే నెల ఒకటో తేదీ వరకు కొనసాగుతుంది . దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన బ్రాండెడ్ వస్త్ర ఉత్పత్తులు వీవర్స్ టు కస్టమర్ కు అందిస్తున్నట్లు నిర్వహకులు మహ్మద్ సాబేర్ అలీ ,అక్బర్ అలీ తెలిపారు. ప్రతి రోజు ఉదయం పది నుండి రాత్రి పది వరకు ఈ ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందన్నారు

## అక్టోబర్ 10-18 వరకు ఘనంగా బతుకమ్మ వేడుకలు

**18న సద్దుల బతుకమ్మ ట్యాంక్బండ్పై భారీ వేడుకలు**

**హైదరాబాద్** ఈ నెల పది నుంచి 18 వరకు బతుకమ్మ వేడకలు అధికారికంగా జరగనున్నాయి. 18 న సద్దుల బతుకమ్మ ట్యాంక్ బండ్ పై జరగనుంది. ఈ సాయంత్రం 4 గంటలకు అమరవీరుల స్మారక స్తూపం నుంచి భారీ మహిళల బతుకమ్మ ర్యాలీ వుంటుంది. 5?10 గంటల వరకు ట్యాంక్బండ్పై ప్రధాన వేడుకలు జరగుతాయి. ట్యాంక్బండ్పై వేలాది మంది మహిళలతో సద్దుల బతుకమ్మ నిర్వహించనున్నారు. ట్రాఫిక్ డైవర్షన్లు, బారికేడింగ్, లైటింగ్, ఇతర మౌలిక సౌకర్యాలకు ఏర్పాట్లు, బతుకమ్మ ఘాట్, నెక్లెస్ రోడ్డులో నిమజ్జన ఏర్పాట్లు, హైదరాబాద్లో ప్రధాన కూడళ్లకు బతుకమ్మలు, విద్యుత్ అలంకరణ, రవీంద్రభారతిలో 10 రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలు జరగనున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాల్లోనూ వేడుకలు నిర్వహిస్తారు. బతుకమ్మ ప్రత్యేక లోగో రూపకల్పన; తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ అంశం కూడా అందులో పొందుపరచనున్నారు.

## దేవాలయాలపై దాడులను అపేలా చర్యలు తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాలి

**హైదరాబాద్:** దేవాలయాలపై జరుగుతున్న దాడులను అపేలా చర్యలు తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఈ చిచ్చును ఆపాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపైనే ఉందని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు.దిల్‌సుఖ్‌నగర్‌లోని సంతోషిమాత దేవాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ…”ఒక సైకో, ఒక ఉన్మాది సంతోషిమాత దేవాలయంలో దాడి చేశాడు. ఈ దాడి మొదటిది కాదు, ఇప్పటికే 20 ఆలయాలకు పైగా దాడులు జరిగాయి. హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు, మన హృదయాలను గాయపరుస్తున్నారు.సీఎం కుర్చీలో కూర్చున్న రేవంత్ రెడ్డి ‘నా పేరు రేవంత్ రెడ్డి కాదు, రేవంతుద్దీన్’ అని చెప్పుకుంటున్నారు. మీరు మతం మార్చుకోండి, మాకేం అభ్యంతరం లేదు; కానీ, అన్ని మతాలను సమానంగా చూడాల్సిన బాధ్యత ఉందని మర్చిపోవద్దు.ధార్మిక సంస్థలలో మత ప్రబోధకుల ప్రోత్బలంతోనే ఈ దాడులు జరుగుతున్నాయి. హిందూ ధర్మం ప్రపంచానికే ఆదర్శం. ఇతర దేశస్థులు కూడా మన ధర్మాన్ని ఆచరిస్తున్నారు. నాగరికతను, మానవత్వాన్ని నేర్పించిన దేశం మన భారతదేశం. దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి శిక్షించడం మాత్రమే మా కోరిక కాదు.

# సంప్రదాయానికి సారథిగా కొత్త కమిటీ







- సాలెగూడ రాయి సెంటర్ సర్ మేడిగా కుంరం జనార్ధన్
- ఆదివాసీ సమస్యల పరిష్కారానికి సంప్రదాయ వేదిక

**కాసిపేట, అక్టోబరు 3 (మన మీ వార్త మండల ప్రతినిధి) :**

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల పరిరక్షణతో పాటు సామాజిక సమస్యలను సంప్రదాయ పద్ధతిలో పరిష్కరించేందుకు కీలకంగా పనిచేస్తున్న గోండ్వానా పంచాయతీ రాయి సెంటర్ సాలెగూడకు నూతన కమిటీ ఏర్పాటైంది. సర్ మేడిగా కుంరం జనార్ధన్‌ను ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సర్ మేడి మెస్రం దుర్గు, గోండ్వానా జాతీయ మహాసభ ఉపాధ్యక్షుడు సిడాం అర్జు మాస్టర్ పర్యవేక్షణలో శుక్రవారం ఎన్నికలు నిర్వహించారు.1975లో ఏర్పాటు.. సాలెగూడలో రాయి సెంటర్ వ్యవస్థను 1975లో ఏర్పాటు చేసినట్లు సిడాం అర్జు తెలిపారు. తొలి సర్ మేడిగా మడావి పార్వతిరావు, అనంతరం మెస్రం మహదు బాధ్యతలు నిర్వహించారని పేర్కొన్నారు. మెస్రం మహదు అనారోగ్యానికి గురైన నేపథ్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. గత కమిటీలో ఉప సర్ మేడిగా ఉన్న కుంరం జనార్ధన్‌ను సర్ మేడిగా ఎంపిక చేశారు.

**సమస్యల పరిష్కారానికి వేదిక..**

రాయి సెంటర్ ఆదివాసీ సమాజానికి సలహాలు, సంప్రదింపుల వేదికగా పనిచేస్తుందని నాయకులు తెలిపారు. కుటుంబ వివాదాలు, భూ సమస్యలు, గ్రామాల మధ్య తలెత్తే వివాదాలను చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోవడంలో ఈ వ్యవస్థకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సర్ మేడి, కమిటీ సభ్యులు న్యాయం, సత్యం, ధర్మం, నిష్పక్షపాత వైఖరితో వ్యవహరించాలని సూచించారు. యువత మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధిపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ: గీతాధర్‌గా సిడాం గణపతి, ఉప మేడీలుగా వెడ్మ బాపురావు, మడావి మన్మోహన్, కొమ్ముల బాపు, ఖజాన్‌ధర్‌గా కనక రాము, రాయ్ పాటలాల్‌గా రాయి సిడాం జంగు, ఆడే జంగు ఎన్నికయ్యారు. అవ్వల్ కమిటీ సభ్యులుగా కుడిమేత పార్వతిబాయి, కుడిమేత కమలబాయి, కోవ బాగుబాయి, రాజ/మోకాసీలుగా ఆత్రం అచ్యుత్‌రావు, కోవ లింగు ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా తేకం శ్రీనివాస్, అర్క జనంతరావు, రాయి సిడాం ఇస్రు, ఆడే మారు, చిక్రం భీము, మడావి మధుకర్, మడావి గోపాల్, జుగునాక అచ్యుత్‌రావు నియమితులయ్యారు. నూతన కమిటీ సభ్యులను సన్మానించి నియామక పత్రాలను అందజేశారు. గ్రామస్థులు సంప్రదాయ వాయిద్యాలతో నాయకులు, ప్రతినిధులకు స్వాగతం పలికారు. అనంతరం కుంరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా సర్ మేడి తొడసం అమృతరావు, ఆసిఫాబాద్ జిల్లా సర్ మేడి కుర్సింగ మోతీరామ్, సోయం జంగు, ఆడే జంగు, పెంద్రం హన్మంతుతో పాటు వివిధ గ్రామాల పటేళ్ళు,మండల గిరిజన సర్పంచులు, మహిళలు, యువత, ఆదివాసీ సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

# సెల్ఫ్ గోల్ రాజకీయంతో రేవంత్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలను సరికొత్త కోణంలో ప్రమాదకరమైన ప్రయోగానికి తెరలేపింది. భారతీయ జనతా పార్టీ సుదీర్ఘకాలంగా నిర్మించుకుంటూ వస్తున్న హిందూత్వ ఓటు బ్యాంకుకు విరుగుడు కనిపెట్టే ఆత్రుతలో కాంగ్రెస్ నాయకత్వం సరికొత్త వివాదాలకు ఆజ్యం పోస్తోంది. గతంలో పార్లమెంట్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భగవాన్ శివుడి చిత్రాన్ని ప్రదర్శిస్తూ ప్రసంగించిన బాటలోనే.. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వేదికగా ఆర్య-ద్రావిడ వాదాన్ని, శైవం-వైష్ణవం పేరిట దేవుళ్లకే వర్గ విభజన ఆపాదిస్తూ చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. రాముడు ధనికుల దేవుడు-శివుడు పేదల దేవుడు.. ఉత్తరాది వారు ఆర్యులు, దేవుడిగా రాముడిని కొలిస్తే.. దక్షిణాది వారమైన మేము ద్రావిడులం, శివుడిని ఆరాధిస్తాం.. బీజేపీ రాముడిని హైజాక్ చేసింది అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపాయి. ఒక రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి, హిందూ దైవ కుటుంబంలో అత్యంత ప్రధానమైన శ్రీరాముడు, పరమశివుడి మధ్య పేద, ధనిక అంతరాలను సృష్టించడం విపరీతమైన విమర్శలకు దారితీసింది. ప్రాంతీయంగా ద్రావిడ వాదాన్ని ఎత్తుకుంటూనే, దైవ భావనకు కూడా వర్గ పోరాటం రంగు పులమడం కాంగ్రెస్ అనుసరిస్తున్న నూతన రాజకీయ విభజన వ్యూహానికి నిదర్శనమని భావిస్తున్నారు.హిందూ సమాజంలో చారిత్రకంగా అనేక సంప్రదాయాలు ఉన్నప్పటికీ, రాముడు, శివుడు అనే వ్యత్యాసాలు లేకుండా హరిహరులు గా కలిసి ఆరాధించే సంస్కృతి భారత్‌లో ఉంది. ముఖ్యంగా తెలంగాణలోనే భద్రాచలం శ్రీరాముడిని దక్షిణ అయోధ్య గా, వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దక్షిణ కాశీ గా



సమానంగా పూజిస్తారు. ఇటువంటి పుణ్యక్షేత్రాలు ఉన్న ప్రాంతానికి చెందిన నేతలే.. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుళ్లను ఉత్తర-దక్షిణ భాగాలుగా, ధనిక-పేద వర్గాలుగా విభజించడం వెనుక క్షేత్రస్థాయిలో రాజకీయ లబ్ధి పొందాలనే ఆరాటం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా హిందూ సంప్రదాయాలను విభజించడం ద్వారా బీజేపీ ఏకీకృత హిందూ ఓటు బ్యాంకును దెబ్బతీయవచ్చని అంచనా వేస్తోంది.వ్యూహాత్మకంగా కాంగ్రెస్ వేస్తున్న ఈ అడుగులు ఆ పార్టీకే రివర్స్ అయ్యే ప్రమాదం కనిపిస్తోంది. ఇటువంటి భక్తి, విశ్వాసాల కేంద్రంగా జరిగే విభజన రాజకీయాలు ఆఖరికి బీజేపీకే రాజకీయంగా అత్యధిక ప్రయోజనాన్ని చేకూరుస్తాయి. హిందూ దేవుళ్లను రాజకీయాల్లోకి లాగి, వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా మెజారిటీ ఓటర్లలో కాంగ్రెస్‌పై ప్రతికూల భావన ఏర్పడేలా చేయడం బీజేపీకి చాలా సులభమవుతుంది. ఈ వ్యాఖ్యలను అస్త్రంగా చేసుకుని కాంగ్రెస్ హిందూ వ్యతిరేక సిద్ధాంతాన్ని, నకిలీ సెక్యులరిజాన్ని పాటిస్తోంది అని బీజేపీ విస్తృతంగా ప్రచారం చేయడానికి అవకాశం లభిస్తుంది. హిందూత్వను నేరుగా ఎదుర్కోలేక, దానిని ముక్కలు చేసేందుకు శివుడు లబ రాముడు, ఉత్తరాది లబ దక్షిణాది సమీకరణాలు తేవడం వల్ల పోలరైజేషన్ జరుగుతుంది. ఇది కాంగ్రెస్‌కు ఉన్న లౌకిక లేదా తటస్థ ఓటర్లను కూడా దూరం చేసే ప్రమాదం ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తన ప్రాచీన ధార్మిక క్షేత్రాల పునర్నిర్మాణం ద్వారా ఇప్పటికే ఉత్తర-దక్షిణ తేడా లేకుండా విశ్వాసులలో స్థానం సంపాదించుకుంది. కాబట్టి దేవుళ్లను విభజించే యత్నం సాధారణ భక్తుల్లో ఆగ్రహాన్ని కలిగించి, ఓట్ల రూపంలో బీజేపీ వైపే దారితీస్తుందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ హిందూత్వ సిద్ధాంతానికి విరుగుడుగా తెస్తున్న ఈ విభజన కౌంటర్ వ్యూహం సెల్ఫ్ గోల్ అయ్యే అవకాశాలే ఎక్కువ. విశ్వాసాలను రాజకీయం చేసి, దేవుళ్లకు వర్గ భేదాలు ఆపాదించడం ద్వారా కాంగ్రెస్ సాధించేదనకంటే కోల్పోయేదే ఎక్కువని తెలంగాణ రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. భావజాల పరంగా స్పష్టమైన ప్రత్యామ్నాయాన్ని ప్రజల ముందు ఉంచకుండా, ఇటువంటి సున్నితమైన అంశాలను కెలికితే అది బీజేపీ నేతృత్వంలోని పోలరైజేషన్ వ్యూహానికి మరింత నెయ్యి పోసినట్లే అవుతుందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

# ఫాం హౌస్ సర్వేపై ఉత్కంఠ

**హైదరాబాద్ :** కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్ భూముల అంశం కేంద్రబిందువుగా మారింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, వెలికట్ట గ్రామాల పరిధిలో కేసీఆర్ ఫాంహౌస్‌ను ఆనుకుని ఉన్న భూముల సర్వే ప్రక్రియ పూర్తికావడం చర్చనీయాంశమైంది. రెవెన్యూ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ సమగ్ర సర్వే నివేదిక సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతికి చేరింది. దీంతో.. ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుందనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. కేసీఆర్ ఫాంహౌస్ లో అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయని.. వాటిపై 30 రోజుల్లోగా సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఆదేశించారు. మర్కూక్ మండల పరిధిలోని భూముల లెక్కలు తేల్చాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం కదిలింది. ఎర్రవల్లి సర్వే నంబర్ 325 పరిధిలోని సుమారు 388 ఎకరాలు, వెలికట్ట సర్వే నంబర్ 271 భూములపై అధికారులు సర్వే నిర్వహించారు. శాటిలైట్ మ్యాపింగ్, జియో ట్యాగింగ్, డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సర్వే వంటి ఆధునిక పద్ధతులను ఉపయోగించి హద్దులను నిర్ధారించారు. ఈ సర్వేలో భాగంగా ఎర్రవల్లిలో 244 మందికి, వెలికట్టలో 118 మందికి పైగా నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు.ఈ సర్వే రాజకీయంగానే కాకుండా స్థానికంగానూ అనేక మలుపులు తిరుగుతోంది. ముఖ్యంగా శివారు వెంకటాపూర్ గ్రామస్థులు అధికారుల ముందుకొచ్చారు. తమ గ్రామానికి చెందిన సుమారు 180 ఎకరాల భూములు ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో కలిసిపోయాయని, పాత రికార్డుల ఆధారంగా న్యాయం చేయాలని వారు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. మరోవైపు, దశాబ్దాలుగా ఆ భూములను సాగు చేసుకుంటున్న చిన్న సన్నకారు రైతులు తమ పట్టా పాస్‌బుక్కులు చూపించినప్పటికీ, ప్రభుత్వ తాజా నిర్ణయాలు



తమను ఏ విధంగా ప్రభావితం చేస్తాయోనని ఆందోళన చెందుతున్నారు.పదేళ్లపాటు సీఎంగా ఉన్న కేసీఆర్ ఫాంహౌస్ చుట్టూ ఉన్న భూముల్లో ప్రభుత్వ, అసైన్డ్ భూములు అన్యక్రాంతమయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఒకవేళ ఈ సర్వే నివేదికలో భూ ఆక్రమణలు జరిగినట్లు లేదా నిబంధనలకు విరుద్ధంగా భూ బదలాయింపులు జరిగినట్లు తేలితే, అది కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టే అవకాశం ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ దీనిని రాజకీయ అస్త్రంగా మలుచుకుంటుంది. అయితే రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ సర్వే చేపట్టారని గులాబీ శ్రేణులు మండిపడుతున్నాయి.కలెక్టర్ అందజేయనున్న ఈ తుది నివేదికను ప్రభుత్వం పరిశీలించి ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తుందనేది ఆసక్తి రేపుతోంది. కేసీఆర్ కు నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఒకవేళ అదే జరిగితే రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మరో మలుపు తిరిగే అవకాశముంది.

# ‘ఆ ఎన్నికలన్నీ చట్టవిరుద్ధమే

‘సర్’ ప్రక్రియ కేంద్రంగా దేశంలో ప్రస్తుతం రాజకీయ పరిణామాలు హాట్ టాపిక్‌గా మారాయి. కేంద్ర ఎన్నికల సంఘంలో సభ్యుల మధ్య అభిప్రాయ భేదాల అంశం, సర్ ప్రక్రియలో అక్రమాల ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తాజాగా సంచలన ఆరోపణలు చేశారు. దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియపై మాట్లాడిన ఆయన– దేశంలో అన్ని ఎన్నికలు చట్టవిరుద్ధంగానే జరిగాయని ఆరోపించారు. ఈ క్రమంలో లోక్‌సభతో పాటుగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేసి మళ్లీ కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ఈవీఎం పద్ధతిలో కాకుండా ఇప్పుడు బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. శనివారం రోజు కర్ణాటక కలబురగిలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఎన్నికలపైనా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ‘ప్రస్తుతం దేశమంతా చట్టవిరుద్ధంగా నిర్వహించే ఎన్నికల ఆధారంగానే నడుస్తోంది. మోదీ అక్రమంగా ఎన్నికైన ప్రధాని. అమిత్ షా చట్టవిరుద్ధంగానే ఎన్నికైన మంత్రి. ఎక్కడ ఎన్నికైన ముఖ్యమంత్రులైనా సరే, వారంతా ఇలానే చట్టవిరుద్ధంగా ఎన్నికైనవారే. వారందరినీ తొలగించి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి. ఆ ఎన్నికలను బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించాలి.’ దేశంలో ఎక్కడ ఎన్నికలు నిర్వహించినా ఈవీఎంల దుర్వినియోగం తీవ్ర స్థాయిలో జరుగుతుందని ఖర్గే మండిపడ్డారు. అధికార పార్టీకి చెందిన నేతలే స్వయంగా ఇది చెబుతున్నారని అన్నారు. అధికార బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు వార్డులు, పంచాయతీలు, గ్రామాలకు వెళ్లి ఎక్కువగా పేదలు, గిరిజనులు, దళితులు, మైనార్టీల ఓట్లను



తొలగిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 30న జరిగిన ఇండియా కూటమి సమావేశాన్ని కూడా ఖర్గే ఈ సందర్భంగా ప్రస్తావించారు. అక్కడ దాదాపు 20 పార్టీల ప్రతినిధులు, ఆయా పార్టీలకు చెందిన లీగల్ సెల్ ప్రతినిధులు పాల్గొనగా, సర్ ప్రక్రియ దేశానికి నష్టం కలిగించేలా సాగుతోందని ప్రతి ఒక్కరూ అంగీకరించినట్లు చెప్పారు.

సర్ ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని ఖర్గే వ్యాఖ్యానించారు. ప్రతి పోలింగ్ బూత్‌కు దాదాపు 500 ఓట్ల వరకు తొలగిస్తూ, తమకు అనుకూలమైన వారి పేర్లను కూడా చేరుస్తున్నారని ఖర్గే విమర్శించారు. ఇలా జరిగితే అది నిష్పక్షపాతంగా నిర్వహించిన ఎన్నిక ఎలా అవుతుందని ఖర్గే ప్రశ్నించారు. గతంలో ప్రధానులుగా పనిచేసిన జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, పీవీ నరసింహారావు, రాజీవ్ గాంధీ కూడా ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు ఎన్నడూ పాల్పడలేదని చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే దేశంలో ఎన్నికల ప్రక్రియ, సర్ ప్రక్రియపై ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగుతాయని ఖర్గే తెలిపారు. అక్టోబర్ 6న దిల్లీలో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీ నిర్వహిస్తారని స్పష్టం చేశారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి, ప్రతి 3–4 రోజులకు ఓసారి ప్రచారాలు, నిరసనలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. 2023లో ప్రవేశపెట్టిన ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపైనా ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషనర్ల ఎంపిక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని (జజీ×) తొలగించి ఆ స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చడం ద్వారా తమకు అనుకూలమైన వ్యక్తులనే నియమించుకుంటున్నారని విమర్శించారు.

### జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయడమే తెలివైన పని: పి. చిదంబరం

ఇక సర్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చుట్టూ వివాదం మరింత ముదురుతోంది. ఈ క్రమంలో ఆయన రాజీనామా చేయడం మినహా మరో మార్గం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం అన్నారు. ప్రతిపక్షాల ఒత్తిడి కారణంగా సీఈసీ ఏదో ఒక రోజు వైదొలగాల్సిందేనని, కాబట్టి తక్షణమే రాజీనామా చేయడమే తెలివైన నిర్ణయం అని స్పష్టం చేశారు. లేకపోతే తమ నిరసనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. సర్ నిర్వహణలో ఎన్నికల కమిషనర్లకు చట్టవిరుద్ధమైన ఆదేశాలు ఇచ్చారని చిదంబరం మండిపడ్డారు. ప్రస్తుతం సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తున్నామని, ఇతర కమిషనర్ల పాత్రపై అనుమానాలు వచ్చినా, ఆధారాలు లభించినా వారి రాజీనామాపై కూడా పోరాటం చేస్తామని తెలిపారు.

# వాయుసేనకు ప్రతి ఏటా 36- 40 విమానాలు అవసరం

దేశ సైనిక బలం విషయంలో వాయుసేన చాలా కీలకమని భారత వైమానికదళ అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ తెలిపారు. దేశానికి ప్రతి ఏటా 36–40 విమానాలు అవసరమని అన్నారు. ప్రణాళిక ప్రకారం పనులు జరిగితే ఈ ఆర్థిక సంవత్సరంలోనే మల్టీరోల్ ఫైటర్ జెట్ ఒప్పందం ఖరారు కావొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ధరల చర్చలు, ఇతర కీలక అంశాలపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని వివరించారు. అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రోగ్రామ్‌లో జాప్యం జరిగితే వైమానిక దళం మరో ప్లాట్‌ఫామ్‌ను కొనుగోలు చేయాల్సి రావొచ్చని అభిప్రాయపడ్డారు. దిల్లీలో జరిగిన ఐఏఎఫ్ వార్షిక మీడియా సమావేశంలో ఏపీ ఏపీ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. “అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఐదో తరం ఫైటర్ ప్రోగ్రామ్‌లో జాప్యం జరిగితే మనం ఇతర ప్రత్యామ్నాయాలకు మళ్లాల్సి ఉంటుంది. రష్యా సు–57ను ప్రతిపాదించింది. కానీ దానిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. సకాలంలో విమానాల అప్పగింత, కార్యాచరణ సామర్థ్యాన్ని నిర్ధరించడానికి అన్ని ప్రధాన విమాన ప్రోగ్రామ్‌లను ‘సమగ్ర దేశ విధానం’ ద్వారా చేపట్టాల్సిన అవసరం ఉంది. వాయుసేన వద్ద ఉన్న విమానాల సంఖ్యను పెంచుకోవాలనుకుంటున్నాం. ఐఏఎఫ్‌ను ఆధునీకరిస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా భారత వైమానిక దళాన్ని బలోపేతం చేస్తాం. ఏఐ ఆధారిత వాయుసేన ఉండాలి. మొత్తం పోరాట సంసిద్ధతకు రక్షణ రంగంలో స్వయం సమృద్ధి చాలా కీలకం”

### స్మిత్ మచ్చర్‌పై ప్రశంసలు

షైదుబాయ్ హీరో కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ఏపీ సింగ్



ప్రశంసలు కురిపించారు. విమానంలో స్మిత్ మచ్చర్ అసాధారణమైన శారీరక, మానసిక ధైర్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు. ప్రత్యేక డ్రోన్ దళాన్ని ఏర్పాటు చేయాలని తాము ఇంకా నిర్ణయించలేదని ప్రకటించారు. భారత వైమానిక దళం విషయంలో డ్రోన్లు అనేవి విప్లవాత్మక మార్పును తెచ్చేవి కావని, అవి క్రమంగా జరుగుతున్న పరిణామంలో భాగం మాత్రమేనని చెప్పారు. తాము డ్రోన్లు, లోయిటరింగ్ మ్యునిషన్స్ (లక్ష్యం వద్ద వేచి ఉండి దాడి చేయగల ఆయుధాలు) సంఖ్యను వైమానిక దళంలో పెంచుతున్నామని వివరించారు. వీటికి ప్రత్యేకమైన డ్రోన్ దళం అవసరమని తాను భావించడం లేదన్నారు. ఆధునిక సైనిక కార్యకలాపాల్లో మానవ రహిత వైమానిక వ్యవస్థలు (ఖాూూ), లోయిటరింగ్ మ్యునిషన్స్ వినియోగం పెరుగుతున్న తరుణంలో ఐఏఎఫ్ చీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

“భారత వైమానిక దళానికి డ్రోన్లు విప్లవాత్మకం కాదు. అవి కేవలం పరిణామక్రమంలో వస్తున్న మార్పులు. ప్రత్యేక డ్రోన్ దళాన్ని ఏర్పాటు చేయం. డ్రోన్లు, లోటరింగ్ మ్యునిషన్స్ విడివిడిగా కాకుండా ఇతర ఆయుధాలు, ప్లాట్‌ఫారమ్‌లతో కలిసి సమన్వయంగా పనిచేసినప్పుడే ఎక్కువ ప్రభావం చూపుతాయి. వైమానిక దళంలో డ్రోన్లు, లోయిటరింగ్ మ్యునిషన్స్ సంఖ్యను పెంచుతున్నాం. వాయుసేనకు ప్రత్యేక డ్రోన్ దళం అవసరం లేదు. అవి ఒకే వ్యవస్థలో భాగంగా ఉండాలి. వాయుసేనలో డ్రోన్ సామర్థ్యాలు గత కొన్నేళ్లుగా ఉన్నాయి. ప్రస్తుతం వాటి సంఖ్యను, రకాలను, సామర్థ్యాలను మాత్రమే విస్తరిస్తున్నాం. ప్రత్యేక డ్రోన్ దళం కంటే ప్రస్తుత వాయుసేన వ్యవస్థలోనే డ్రోన్లు భాగం కావాలని, అప్పుడే సమష్టిగా ఆపరేషన్లు నిర్వహించడం సాధ్యమవుతుంది” అని తెలిపారు.

### నీట్ యూజీ రీ–టెస్ట్ గురించి ఏమన్నారంటే?

నీట్ యూజీ రీ–టెస్ట్‌కు సంబంధించిన ప్రశ్నపత్రాలను చేరవేసే బాధ్యతను ఐఏఎఫ్ చేపట్టడంపైనా ఏపీ సింగ్ స్పందించారు. ఏదైనా ప్రక్రియలో మనం (ఐఏఎఫ్) సాయం అవసరమైతే తప్పకుండా చేయాలని అన్నారు. ఆ పని ఏమిటన్నది ముఖ్యం కాదన్నారు. కాగా, జూన్ 21న జరిగిన నీట్ యూజీ రీ–టెస్ట్‌కు సంబంధించిన రవాణా, ఇతర నిర్వహణ బాధ్యతలను భారత వైమానిక దళం చేపట్టింది. ఈ క్రమంలో ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. “భారత వైమానిక దళం వద్ద ఉన్న విమానాల సంఖ్య తగ్గుతోంది. ప్రణాళికాబద్ధమైన విమానాల చేర్పులలో జాప్యం ఐఏఎఫ్‌ను ప్రభావితం చేసింది. ప్రస్తుత, ఊహించిన అంతరాలను పూడ్చడానికి ఐఏఎఫ్ తేజస్ మార్క్–1ఏ, మల్టీ రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ (వీ=ఖీూ), ఫ్యూచర్ మార్క్–2 ఫైటర్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల వైపునకు చూస్తోంది” అని ఏపీ సింగ్ పేర్కొన్నారు.

# దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు రాహుల్ శ్రీకారం

దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చి, వాటికి మద్దతు కూడగట్టే లక్ష్యంతో రూపొందించిన ‘సత్యాగ్రహ’ అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ శనివారం ప్రారంభించారు. దేశంలో వివిధ రకాల అన్యాయాలపై పోరాడుతున్న పౌరులు తమ పోరాట గాథలను, నిరసనల వివరాలను ఈ వేదిక ద్వారా పంచుకోవాలని కోరారు. అలాగే జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతాన్ని ప్రస్తావించారు. సత్యాగ్రహం అనేది ఒక శక్తివంతమైన ఆయుధమని అభివర్ణించారు. అయితే సత్యం వైపు ఐక్యంగా నిలబడటం అంతకంటే గొప్ప ఆయుధమని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’లో రాహుల్ పోస్ట్ పెట్టారు. దేశవ్యాప్తంగా ప్రజలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. “తరచుగా ప్రజలు తమకు జరిగిన అన్యాయం, హక్కులపై ఒంటరిగానే పోరాడుతున్నారు. జెన్‌జీ (యువత), విద్యార్థులు, రైతులు, గిరిజనులు, దళితులు, మహిళల ప్రతి పోరాటానికి ఒక ప్రత్యేకమైన కథ ఉంది. అయితే ఒంటరిగా వినిపించే గొంతుక తరచుగా అణచివేతకు గురవుతుంది. ఈ గొంతుకలన్నింటినీ ఒక మ్యాప్‌పై ఏకం చేసే ప్రయత్నమే ‘సత్యాగ్రహ’ డిజిటల్ ప్లాట్‌ఫామ్. సత్యమే అంతిమ ఆయుధమని బాపు (మహాత్మా గాంధీ) మనకు బోధించారు. కానీ సత్యం కోసం ఐక్యంగా నిలబడటమే అంతకంటే గొప్ప ఆయుధం” అని రాహుల్ పేర్కొన్నారు.

### ‘రెండు నిమిషాలు కేటాయించండి చాలు’

“మీరు (దేశ ప్రజలనుద్దేశించి) కూడా ఏదైనా అన్యాయంపై పోరాడుతుంటే మీ పోరాట గాథను పంచుకోండి. అందుకు కేవలం రెండు నిమిషాల సమయమే పడుతుంది. నిరసనకారులు తమ పోరాటానికి గల కారణాలు ఈ



ప్లాట్‌ఫామ్‌లో సమర్పించవచ్చు. ఇంటరాక్టివ్ మ్యాప్ ద్వారా దేశవ్యాప్తంగా జరుగుతున్న ఇలాంటి ఉద్యమాలను గుర్తించవచ్చు. ప్రజల ప్రత్యక్ష మద్దతును పొందొచ్చు. మీ పోరాట గాథ మ్యాప్‌లో కనిపిస్తుంది. మీలాగే ఇంకా ఎవరు అన్యాయంపై పోరాడుతున్నారో మీరు చూడొచ్చు. అన్యాయాలపై, ప్రజా హక్కులపై ప్రతిపక్ష నాయకుడిగా పార్లమెంట్‌లో, దేశ వీధుల్లో, లేఖలు రాయడం ద్వారా పోరాటం చేస్తాను. ప్రజలకు అండగా నిలిచేందుకు కృషి చేస్తాను. అది నా బాధ్యత.”

### నిరసనల సమాచారమంతా ఒకే చోట : రాహుల్ గాంధీ

దేశవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, రైతుల సమస్యలు, మహిళల భద్రత వంటి వివిధ అంశాలపై జరుగుతున్న నిరసనల నేపథ్యంలో సామాన్య ప్రజల కోసం సత్యాగ్రహ వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు రాహుల్ గాంధీ తెలిపారు. దేశంలోని ప్రతి మూలన నిరసనలు జరుగుతున్నాయని ఆరోపించారు. కొందరు విద్యార్థుల గురించి, మరికొందరు మహిళల గురించి, ఇంకొందరు ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్నారని అన్నారు. ఇలా దేశవ్యాప్తంగా లక్షలాది రకాల నిరసనలు జరుగుతున్నాయని మండిపడ్డారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఈ నిరసనలన్నింటికి సంబంధించిన సమాచారాన్ని ఒకే చోట క్రోడీకరించాలని తాను భావించానని చెప్పారు. అందుకే నిరసనలు తెలుపుతున్న ప్రజల కోసం సత్యాగ్రహ వెబ్‌సైట్‌ను ప్రారంభించానని చెప్పారు. ప్రజల నిరసన ఏదైనా అది దేని గురించో సంబంధించిన వివరాలను ఈ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని పిలుపునిచ్చారు.

### కేంద్రంపై రాహుల్ ఫైర్

శుక్రవారం నాడు ఎస్ఐఆర్ ప్రక్రియ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు రాహుల్ గాంధీ. జ్ఞానేశ్ కుమార్ త్వరగానే వెళ్లిపోతారని, ఆయనను ఆ పదవిలో కూర్చోబెట్టిన వ్యవస్థ కూడా వెళ్లిపోతుందని వ్యాఖ్యానించారు. వేలాది మంది యువత ఓట్ చోరీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసేందుకే రోడ్లపైకి వచ్చారని తెలిపారు. వారు తమ రాజ్యాంగ హక్కులను వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. కానీ నరేంద్ర మోదీ– అమిత్ షా ప్రభుత్వం ఏం చేస్తుంది? అబ్బాయిలు, అమ్మాయిల్ని వీధుల నుంచి ఈడ్చుకెళ్తోందని మండిపడ్డారు. ఓట్ చోరీపై ప్రశ్నించడమే యువత చేసిన నేరమా? అని ప్రశ్నించారు.

## అంతా బాగుందనుకుంటే ప్రమాదమే..



ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలు, వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు, సాంకేతిక మార్పులు, వాతావరణ మార్పులు ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఆర్థిక ముప్పుల విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కోవిడ్ తర్వాత ప్రపంచం ఎన్నో ఆర్థిక, ఇతర సంక్షోభాలను ఎదుర్కొందని మల్హోత్రా తెలిపారు. అయినా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వాటిని తట్టుకుని నిలబడిందన్నారు. భారత్‌లోనూ చాలాకాలంగా ఆర్థిక పరిస్థితులు స్థిరంగా ఉన్నాయని చెప్పారు. అయితే ఇదే స్థిరత్వం మరో సమస్యకు దారి తీయొచ్చని ఆయన హెచ్చరించారు. చాలాకాలం ఎలాంటి పెద్ద సంక్షోభం రాకపోతే గతంలో ఎదురైన సమస్యలను ప్రజలు, సంస్థలు మర్చిపోతారని అన్నారు. దీంతో ఎక్కువ రిస్క్ తీసుకోవడం, భారీగా అప్పులు చేయడం పెరిగే అవకాశం ఉందని చెప్పారు.

### ఒక్కసారిగా సమస్యలు రావొచ్చు

బ్యాంకింగ్, ఆర్థిక రంగాల్లో సమస్యలు ఒక్కసారిగా బయటపడే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. అయితే వాటిని పూర్తిగా పరిష్కరించడానికి మాత్రం చాలా సమయం పడుతుందని చెప్పారు. అందుకే పరిస్థితులు బాగున్న సమయంలోనే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గతంలో నడిపించిన విధానాల్లో ఇప్పుడు మార్పులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక విభేదాలు పెరుగుతున్నాయని చెప్పారు. వాణిజ్య ఆంక్షలు, సరఫరా అంతరాయాలు కూడా తరచూ ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ మార్పులన్నీ ఒకదానితో ఒకటి కలిసి ప్రభావం చూపుతున్నాయని మల్హోత్రా అన్నారు. అందువల్ల కేంద్ర బ్యాంకులు కేవలం ద్రవ్యోల్బణం, ఆర్థిక స్థిరత్వంపైనే దృష్టి పెట్టకుండా ప్రపంచ పరిణామాలను కూడా గమనించాలని సూచించారు.

## అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దయింది. ఒక రోజు పర్యటన నిమిత్తం రేపు ఆయన రాష్ట్రానికి రావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. దానికి గల కారణాలేంటో అధికారికంగా వెల్లడికాలేదు. షెడ్యూల్ ప్రకారం అమిత్ షా నేటి రాత్రి 9 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని, లోక్‌భవన్‌లో బస చేయాల్సి ఉంది. ఆదివారం ఉదయం మెదక్, కరీంనగర్ జిల్లాల్లో ఆయన పర్యటిస్తారని.. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడంతో పాటు ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటారని షెడ్యూల్ లో పేర్కొన్నారు. హోంమంత్రి పర్యటన కోసం మెదక్, కరీంనగర్ జిల్లాల యంత్రాంగం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసులు కూడా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అయితే పర్యటన రద్దుకు గల కారణం మాత్రం ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఢిల్లీలో అత్యవసర పరిణామాలు లేదా ఇతర అనివార్య కారణాల వల్లే పర్యటన రద్దయి ఉండొచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పర్యటన రద్దుతో బీజేపీ శ్రేణుల్లో నిరాశ నెలకొంది. అమిత్ షా తెలంగాణకు ఎప్పుడు వస్తారనే విషయాన్ని త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## మమతా బెనర్జీకి మరో షాక్

### రెండు పార్లమెంటరీ కమిటీల ఛైర్మన్ పదవులను కోల్పోయిన టీఎంసీ



బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. పార్టీలో చీలిక, అగ్రనేతలపై దాడులు, అలాగే కీలక నేతల రాజీనామాలతో సతమతమవుతున్న తృణమూల్‌కు తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. రెండు కీలక పార్లమెంటరీ కమిటీల ఛైర్మన్ పదవులను తృణమూల్ కాంగ్రెస్ కోల్పోయింది. రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శనివారం నాడు వివిధ శాఖలకు సంబంధించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలను పునర్వ్యవస్థీకరించడంతో ఈ ఎదురుదెబ్బ మమతా పార్టీకి తగిలింది. వాణిజ్య వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్‌గా టీఎంసీకి చెందిన డోలా సేన్ స్థానంలో బీజేపీ నేత సుధాన్షు త్రివేది నియమితులయ్యారు. అలాగే రసాయనాలు, ఎరువుల కమిటీ ఛైర్మన్‌గా టీఎంసీలోని అసమ్మతి వర్గానికి చెందిన కకోలి ఘోష్ దస్తీదార్ ఎంపికయ్యారు. టీఎంసీ నేత కీర్తి ఆజాద్ స్థానంలో ఆమె బాధ్యతలు చేపట్టారు. పరిశ్రమల కమిటీకి తిరుచి శివ (డీఎంకే), ఆహారం, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ కమిటీకి కె. కనిమొళి (డీఎంకే) మరోసారి ఛైర్మన్లుగా నియమితులయ్యారు. బీజేపీ మిత్రపక్షాలైన జేడీయూ, శివసేన, తెదేపాలకు చెందిన నాయకులు కూడా వివిధ పార్లమెంటరీ కమిటీల అధిపతులుగా కొనసాగుతున్నారు.

### కమిటీలకు ఛైర్మన్లుగా కాంగ్రెస్ సీనియర్ నేతలు

కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ విదేశీ వ్యవహారాల కమిటీ ఛైర్మన్‌గా, మరో అగ్రనాయకుడు చరణ్‌జిత్ సింగ్ చన్నీ వ్యవసాయ కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. విద్య, మహిళలు, పిల్లలు, యువజన వ్యవహారాల కమిటీకి హస్తం పార్టీ నాయకుడు ముకుల్ వాస్నిక్, అలాగే ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కమిటీకి సమాజ్‌వాదీ పార్టీ నేత రామ్ గోపాల్ వర్మ ఛైర్మన్లుగా ఉన్నారు. రక్షణ శాఖ కమిటీకి బీజేపీకి చెందిన రాధా మోహన్ సింగ్ నేతృత్వం వహిస్తున్నారు. రవాణా, టూరిజం, సాంస్కృతిక కమిటీ ఛైర్మన్‌గా జేడీయూకి చెందిన సంజయ్ కుమార్ ఝా తిరిగి నియమితులయ్యారు. ఇంధన శాఖ కమిటీ అధిపతిగా శివసేనకు చెందిన శ్రీరంగ బర్నే కొనసాగుతున్నారు. ప్రజా ఫిర్యాదులు, న్యాయం, చట్టం కమిటీ ఛైర్మన్‌గా కమలం పార్టీ నాయకుడు సుజీత్ కుమార్ నియమితులయ్యారు. గతంలో ఈ కమిటీ ఛైర్మన్‌గా బీజేపీ ఎంపీ బ్రిజ్ లాల్ ఉండేవారు. బొగ్గు, గనులు, ఉక్కు శాఖ కమిటీ అధిపతిగా మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తిరిగి నియమితులయ్యారు. జలవనరుల కమిటీ ఛైర్మన్‌గా బీజేపీకి చెందిన రాజీవ్ ప్రతాప్ రూడీ కొనసాగుతున్నారు. కమలం పార్టీ నేత భర్తృహరి మహతాబ్ ఆర్థిక వ్యవహారాల కమిటీకి అధిపతిగా కొనసాగుతుండగా, అదే పార్టీకి చెందిన రాధా మోహన్ దాస్ అగర్వాల్‌ను హోం వ్యవహారాల కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. బీజేపీ సీనియర్ నేత నిశికాంత్ దూబేకు సమాచార ప్రసార, సాంకేతికత కమిటీ అధిపతిగా మరోసారి అవకాశం దక్కింది. మేధా విశ్రామ్ కులకర్ణిని సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల కమిటీ ఛైర్‌పర్సన్‌గా మరోసారి అవకాశం కల్పించారు. రైల్వే కమిటీ ఛైర్‌పర్సన్‌గా సీఎం రమేశ్ స్థానంలో బీజేపీకి చెందిన సుధీర్ గుప్తా బాధ్యతలు చేపట్టారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ కమిటీ అధిపతిగా కాంగ్రెస్‌కు చెందిన సప్తగిరి శంకర్ ఉలక తిరిగి నియమితులయ్యారు. ఈ ఏడాదికి గానూ పార్లమెంటరీ స్థాయీ కమిటీలను రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పునర్వ్యవస్థీకరించారు. ప్రతి కమిటీలోనూ లోక్‌సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది సభ్యులు ఉంటారు. పలు కమిటీలలో ఇంకా కొన్ని ఖాళీలు ఉన్నాయి. రక్షణ కమిటీలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సభ్యుడిగా ఉన్నారు. హోం వ్యవహారాల కమిటీలో ప్రియాంక గాంధీ వాద్రా సభ్యురాలిగా ఉన్నారు.

### సుప్రీంకోర్టుకెక్కిన టీఎంసీ పేరు, గుర్తు వివాదం

మరోవైపు, బంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌లోని రెండు వర్గాల మధ్య కొనసాగుతున్న పార్టీ పేరు, గుర్తు వివాదం ఇటీవలే సుప్రీంకోర్టుకు చేరింది. ఈ క్రమంలో దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలను ఇచ్చింది. ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ పేరు, పూలు–గడ్డి గుర్తు ఎవరికి చెందాలన్న విషయాన్ని ఎన్నికల సంఘం నిర్ణయించాల్సి ఉందని తెలిపింది. ఆ ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేసేందుకు ఈసీకి సుప్రీంకోర్టు కాలపరిమితిని కూడా విధించింది. టీఎంసీ పేరు, గుర్తుపై ఉన్న వివాదానికి సంబంధించి ఎన్నికల సంఘం ముందు ఇరు వర్గాలు తమ వాదనలు వినిపించాలని, అవసరమైన పత్రాలను అందించాలని సూచించింది. అందుకోసం నాలుగు వారాల గడువునిచ్చింది. టీఎంసీ ఇరు వర్గాలు తమ వాదనలు పూర్తి చేసిన తర్వాత ఎన్నికల సంఘం మూడు నెలల్లోగా తుది నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది.

# హైదరాబాద్‌లో 'విదేశీయుల'పై నజర్

**హైదరాబాద్:** నగరంలో అక్రమంగా ఉంటున్న విదేశీయులపై పోలీసుల నిఘా ముమ్మరమైంది. వీసా గడువు ముగిసినా నగరంలో కొనసాగుతున్న వారిని గుర్తించేందుకు స్పెషల్ బ్రాంచ్, ఎఫ్ఆర్ఆర్ఓ, స్థానిక పోలీసులు, ఐటీ సెల్ సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఇప్పటికే 49 మంది అక్రమంగా ఉంటున్న విదేశీయులను గుర్తించి హోల్డింగ్ సెంటర్లకు తరలించగా.. 12 మందిని స్వదేశాలకు పంపించారు. తనిఖీల్లో నకిలీ కరెన్సీ, డ్రగ్స్, మోసాలు, వ్యభిచారం వంటి పలు అక్రమ కార్యకలాపాలు వెలుగులోకి రావడంతో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. టౌలిచౌకి పోలీస్ స్టేషన్-30, లంగర్ హౌస్-6, మెహదీపట్నం-6, రాజేంద్రనగర్-3, బంజారాహిల్స్-2, సైఫాబాద్-1, గుడిమల్కాపూర్-1 విదేశీయుల వివరాలు నమోదయ్యాయి. స్టూడెంట్ వీసాపై ఇండియాకు వచ్చి, వీసా గడువు ముగిసిన తర్వాత కొందరు విదేశీయులు ఆసుపత్రులకు వచ్చే విదేశీ రోగులకు అనువాదకులుగా (ట్రాన్స్‌లేటర్లు), మధ్యవర్తులుగా పనిచేస్తున్నట్లు తేలింది. వీరు రోగుల నుండి భారీగా రుసుము వసూలు చేయడమే కాకుండా, ఆసుపత్రి బిల్లులో దాదాపు 15 శాతం వరకు కమిషన్ పొందుతున్నట్లు గుర్తించారు. కొందరు విదేశీ మహిళలు వ్యభిచార కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు వెల్లడైంది. టూరిస్ట్ వీసాపై వచ్చి గడువు ముగిసిన తర్వాత కూడా ఉంటున్న ఒక కెన్యా దేశస్తురాలు వ్యభిచారం చేస్తున్నట్లు గుర్తించారు. ఇళ్లు, ఫ్లాట్లు, హోటళ్లు, గెస్ట్ హౌస్‌లు, సర్వీస్ అపార్ట్‌మెంట్లు.. విదేశీయులకు వసతి కల్పించే వారందరూ తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని పోలీసులు సూచించారు. వసతి కల్పించే ముందే విదేశీయుల పాస్‌పోర్ట్, వీసా, ఇతర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని.. విదేశీయుల నివాస సమాచారాన్ని అధికారులకు తప్పనిసరిగా సమర్పించాలన్నారు.



# 10 నుంచి బతుకమ్మ వేడుకలు.. హైదరాబాద్ మొత్తం ఏం చేస్తున్నారంటే?

**హైదరాబాద్:** బతుకమ్మ పండగను ఈ నెల 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై శనివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజయ్యారు. ఈ సందర్భంగా ఈనెల 18వ తేదీన సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని ట్యాంక్ బండ్ పై వేలాది మంది మహిళలతో ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు సంజయ్ జాజు తెలిపారు. 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా ఉండే అమరవీరుల స్మారక కేంద్రం నుంచి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా వచ్చి ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే ప్రత్యేక వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుంచి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉండడంతో వారికి ఏ విధమైన ఇబ్బందులూ లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**నెక్లెస్ రోడ్డులో బతుకమ్మల నిమజ్జన ఏర్పాట్లు**

అదే విధంగా, ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లో ఉన్న బతుకమ్మ ఘాట్ తో పాటు నెక్లెస్ రోడ్డులో బతుకమ్మల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను సీఎస్ ఆదేశించారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతుండడంతో ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుంచి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని సూచించారు. బతుకమ్మ జరిగే పది రోజుల పాటు రవీంద్ర భారతిలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తుండడంతో అక్కడ కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని టూరిజం కేంద్రాలు, ప్రముఖ ప్రాంతాల్లోనూ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. బతుకమ్మ ఉత్సవాలను ప్రతిబింబించేలా ఈ సారి ప్రత్యేక లోగోను రూపొందిస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్‌లో జరుగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను కూడా ఈ లోగోలో తెలియచేసే విధంగా రూపొందించనున్నట్టు తెలిపారు.



# కుల, మత రహితులనూ గణించాలి

**హైదరాబాద్:** కులం, మతం పట్టింపులేని వారి వివరాలు కూడా జనగణనలో పరిగణనలోకి తీసుకోవాలని హైదరాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2027 జనగణనలో కుల, మత రహితుల వివరాలు సేకరించాలని కోరారు. ఈ మేరకు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ అస్తిత్వ ప్రకటన ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని దీన్ని గుర్తించి, గౌరవించాలని హైకోర్టు ద్వారా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

మనదేశంలో వివిధ మత విశ్వాసాలు కలిగిన ప్రజలు మాత్రమే కాకుండా ఎటువంటి మతవిశ్వాసాలు లేని హేతువాదులు, నాస్తికులు, భౌతిక వాదులు, మానవతావాదులతో సహా కమ్యూనిస్టులూ ఉన్నారనీ.. వ్యక్తులుగా, సమూహాలుగా అనేక మంది వారి నిత్య జీవిత ఆచరణలో కుల రహిత, మత రహిత అస్తిత్వంతో ఉన్నారని పిటిషనర్లు సి. వనజ, డీవీ రామకృష్ణా రావు పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక సర్వేలో భాగంగా బీసీ కులగణన చేసిన నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు కుల రహితులను, మత రహితులను కూడా గణించింది. రాష్ట్రంలో 11.96 లక్షల మంది తమని తాము కుల రహితులుగా, మత రహితులుగా ప్రకటించుకున్నారు. రాష్ట్రంలో స్కూలు, కాలేజీ విద్యా స్థాయిలో డీవీ రామకృష్ణారావు, ఎస్ క్లారెన్స్ కృపాళిని దంపతులు 2010, 2017 లలో కోర్టు మెట్లు ఎక్కారు. తమ పిల్లవాడి బర్త్ సర్టిఫికెట్ కోసం డేవిడ్, రూపా దంపతులు కూడా కోర్టులో పోరాటం చేశారు. తెలంగాణలో కుల గణన సందర్భంలో కుల నిర్మూలన సంఘం వేసిన పిటిషన్‌పై వెలువడిన తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కుల రహితులను, మత రహితులను గణించింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల్లోనూ కుల రహితులను, మత రహితులను గణించమని కోరుతూ 12 మంది వేసిన రిట్ పిటిషన్ 1420/2026, కుల నిర్మూలన సంఘం వేసిన పిటిషన్ 40062/2025 లు హైకోర్టు బెంచ్ ముందుకు రానున్నాయి. ఈ నేపథ్యంలో జనాభా లెక్కల్లో కుల, మత రహితులను గణించమని హైకోర్టు ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని పిటిషనర్లు కోరారు.



## ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. ఎన్ఎఫ్ఎస్ఎం, ఎన్ఎంఈఓ పథకాల కింద విత్తనాలను పంపిణీ చేస్తునట్లు వెల్లడించారు. ఆయా ప్రాజెక్టుల్లో నీటి నిల్వల ఆధారంగా సాగునీటి ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో నీటి పారుదల ప్రణాళిక అమలు చేయాలని సూచించారు.

**పంటలకు స్ప్రింక్లర్లను సబ్సిడీపై అందించేందుకు చర్యలు...**

మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను రైతన్నలు ఎంచుకోవాలని మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు. వేరుశనగలో నూతన విత్తన రకాలను అభివృద్ధి చేయాలని చెప్పుకొచ్చారు. ఇతర పంటలకు స్ప్రింక్లర్లను సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఆయిల్‌పామ్ గెలలను వేగంగా ఫ్యాక్టరీలకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్నదాతలకు చెల్లింపులను త్వరితగతిన జరిగేలా చూస్తామని మాటిచ్చారు. నూనెగింజల విత్తనాల కోసం రూ.49.35 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రానికి ఇప్పటికే రూ.34.55 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. 52,425 ఎకరాలకు 29,375 క్వింటాళ్ల విత్తనాలను ధ్రువీకరించినట్లు తెలిపారు.

**కొన్ని రకాల విత్తనాలకు వందశాతం సబ్సిడీ..**

రూ.36.76 కోట్ల సబ్సిడీతో నూనెగింజల విత్తనాలను పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల అన్నారు. వేరుశనగ, కుసుమ, పొద్దుతిరుగుడు, నువ్వుల విత్తనాలను పంపిణీ చేస్తామని వివరించారు. పప్పుధాన్యాల కోసం రూ.34.60 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. 21 జిల్లాల్లో 29,008 క్వింటాళ్ల పప్పుధాన్యాల విత్తనాలను పంపిణీ చేస్తామని అన్నారు. శనగ, మినుము, పెసర విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తామని చెప్పారు. విత్తనాలకు 50 నుంచి 75 శాతం వరకు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని రకాల విత్తనాలకు వందశాతం సబ్సిడీ ఇస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ప్రయాణికులకు ఎంతో సౌకర్యం

-మొదటిపేజీ తరువాయి

విధానమని ప్రయాణికులు అంటున్నట్లు చెప్పారు. మెట్రో ప్రయాణికులకు గమ్యస్థానానికి చేరుకునేలా తొలి కనెక్టివిటీగా ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు.

**సులభమైన ప్రయాణమే ప్రభుత్వ లక్ష్యం**

మెట్రో--ఆర్టీసీ అనుసంధానాన్ని మరింత విస్తరిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇంటి నుంచి గమ్యస్థానం వరకు సులభమైన ప్రయాణమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మెట్రో--ఆర్టీసీతో పాటు ఆటోలు, ఊబర్ సేవలను అనుసంధానించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. చివరి గమ్యస్థానానికి చేరుకునేలా 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ'పై దృష్టి పెట్టామని స్పష్టం చేశారు. ప్రజా రవాణా వ్యవస్థను సమగ్రంగా అనుసంధానం చేస్తామన్న ఆయన, ప్రయాణికుల సౌకర్యమే లక్ష్యంగా ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్ సేవలను తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా కామన్ పాస్‌ను అందుబాటులోకి తెచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు భట్టి కృతజ్ఞతలు తెలిపారు.

మెట్రోతో పాటు ఆర్టీసీని కలిపి పాస్ ఇవ్వడం వల్ల ప్రయాణికులకు చాలా ఉపయోగకరం. పబ్లిష్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వైపు ప్రజలను ఆకర్షించేందుకు, ట్రాఫిక్ సమస్య నివారణ, హైదరాబాద్ అభివృద్ధిలో అందరిని భాగం చేసేందుకు ప్రభుత్వం మెట్రో, ఆర్టీసీ కామన్ పాస్ తీసుకొచ్చింది - పొన్నం ప్రభాకర్, రవాణాశాఖ మంత్రి రోజుకు రూ.400 ధర నిర్ణయించిన ఈ పాస్? రెగ్యులర్?గా నగరంలో తిరిగేవారికి మరింత ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

-మొదటిపేజీ తరువాయి

తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. జిల్లాల్లోని ఆస్పత్రులనూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.

**అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి**

విద్య, వైద్య శాఖలపై సీఎంవో అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, అధికారులకు కీలక ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ప్రతివారం సమీక్ష నిర్వహించాలి**

కలెక్టర్లతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆస్పత్రులను సందర్శించాల్సిందేనని స్పష్టం చేశారు. జిల్లాస్థాయిలో ప్రతీ వారం సమీక్ష నిర్వహించాలని నిర్దేశించారు. సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేయాలన్నారు.

లిసీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరమైన చోట ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడులపై పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలిస్తానని గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. త్వరలోనే ఏర్పాట్లను పరిశీలిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో ఎంపీ వేంనరేందర్‌రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి పథకం స్థానంలో.. బంగారం




పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం అందించే పథకం అమలు చేయడానికి తెలంగాణ సర్కార్ సిద్దమవుతోంది. తాము అధికారంలోకి వస్తే పెళ్లి చేసుకునే పేద కుటుంబాల్లోకి ఆడబిడ్డలకు తులం బంగారం అందిస్తామంటూ కాంగ్రెస్ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చింది. ఈ హామీని ఇప్పటివరకు నెరవేర్చకపోవడంతో ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో తులం గోల్డ్ స్కీమ్ అమలకు రేవంత్ సర్కార్ సన్నద్ధమవుతోంది. దసరా నుంచి ఈ స్కీమ్ అమల్లోకి తీసురావాలని భావిస్తోంది. దసరా నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని సమాలోచనలు చేస్తోంది. కళ్యాణలక్ష్మి పథకం స్థానంలో దీనిని అమలు చేయనున్నారని చెబుతున్నారు.

**కళ్యాణ లక్ష్మి పథకం స్థానంలో..**

ప్రస్తుతం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లి చేసుకునే ఆడబిడ్డలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇక నుంచి ఆర్థిక సాయం కాకుండా తులం గోల్డ్ అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. పుస్తెలు, మట్టెల రూపంలో తులం బంగారం అందించాలని భావిస్తోంది. దసరా నుంచి ఈ కొత్త పథకాన్ని ప్రారంభించే యోచనలో ఉన్నట్లు ప్రభుత్వం అధికార వర్గాలు చెబుతున్నాయి. దసరా పెద్ద పండుగ కావడంతో ఆ రోజున ఈ స్కీమ్ లాంచ్ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే దసరా కానుకగా మరికొన్ని కార్యక్రమలను ప్రభుత్వం ప్రారంభించనుందని సమాచారం. కొత్త ఆసరా పింఛన్లను కూడా దసరా నుంచి అందించనుందని తెలుస్తోంది. ఇటీవల అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా.. లక్షలాది మంది అప్లై చేసుకున్నారు. దీంతో వారి దరఖాస్తులను పరిశీలిస్తోంది.

**దసరా సందర్భంగా కొత్త పింఛన్లు**

త్వరలో సామాజిక పించన్లకు సంబంధించి అర్హుల జాబితా సిద్ధం చేయనుండగా.. దసరా నుంచి కొత్త పింఛన్లను అందించనుందని తెలుస్తోంది. అలాగే బతుకమ్మ చీరల పంపిణీ కూడా త్వరలో ప్రారంభం కానుంది. ఈ సారి చీరల డిజైన్ కూడా మార్చారు. త్వరలో బతుకమ్మ వస్తుండటంతో వీటిని పంపిణీకి సిద్దం చేయనున్నారు. అలాగే ఉద్యోగులకు రెండు డీఏలను విడుదల చేసేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దసరా సందర్భంగా వీటిని విడుదల చేయనున్నారు. అలాగే కేసీఆర్ కిట్ తరహాలోనే మరో పథకం కూడా దసరా సందర్భంగా ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీని వల్ల ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలు పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు. ఇలా దసరాకు అనేక పథకాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్దమవుతోంది.

# శ్రీవిష్ణు 'కామ్రేడ్ కళ్యాణ్' టైటిల్ సాంగ్ విన్నారా..?



శ్రీ విష్ణు హీరోగా వస్తోన్న లేటెస్ట్ మూవీ కామ్రేడ్ కల్యాణ్. ఈ సినిమాకు జానకీరామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈమూవీ అక్టోబరు 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ చిత్రాన్ని స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పీ అండ్ కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్లపై వెంకట కృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి పలు పాటలను విడుదల చేశారు. తాజాగా టైటిల్ సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. విజయ్ బుల్గానిన్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు భాస్కరభట్ల సాహిత్యం అందించారు. రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. కాగా ఈ చిత్రంలో రాధిక శరత్‌కుమార్, షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## రెండు వారాల గ్యాప్‌లో సాయిపల్లవి రెండు పాన్ ఇండియా సినిమాలు.. హీరోయిన్‌కు ప్లస్సా? నిర్మాతలకు రిస్కా?

ఒక సినిమా కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్న సమయంలోనే అదే హీరో లేదా హీరోయిన్ నటించిన మరో సినిమా థియేటర్లలోకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుంది? సాధారణంగా ఒకే నటుడి సినిమాలు తక్కువ గ్యాప్‌లో విడుదలైతే బాక్సాఫీస్ పరంగా పోటీ నెలకొనే అవకాశం ఉంటుంది. అయితే స్టార్ హీరోయిన్ సాయిపల్లవి విషయంలో ఇప్పుడు ఇదే పరిస్థితి కాస్త ఆసక్తికరంగా మారింది. ఆమె నటించిన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు కేవలం రెండు వారాల వ్యవధిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. సాయిపల్లవికి ఇది నటిగా మంచి అవకాశంగా కనిపిస్తున్నప్పటికీ, రెండు సినిమాల నిర్మాతలకు మాత్రం థియేటర్ల కేటాయింపు, ప్రచార కార్యక్రమాలు, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం వంటి అంశాల్లో సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. రణబీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతాదేవిగా, యష్ రావణుడిగా నటిస్తున్న భారీ చిత్రం 'రామాయణ: పార్ట్ 1'. నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. భారతీయ ఇతిహాసం రామాయణం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. నవంబర్ 6న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో సాయిపల్లవి సీత పాత్రలో కనిపించనుండటంతో ఆమె పాత్రపై కూడా భారీ ఆసక్తి నెలకొంది. 'రామాయణ: పార్ట్ 1' విడుదలైన సరిగ్గా రెండు వారాల తర్వాత సాయిపల్లవి నటించిన మరో భారీ చిత్రం 'ఓం: చాప్టర్ 1 -- ఉదిరం' థియేటర్లలోకి రానుంది. ధనుష్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో మమ్ముట్టి, శ్రీలీల తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాయిపల్లవి కూడా కథలో ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఆమె పాత్రలో యాక్షన్, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉంటుందని ప్రచారం జరుగుతోంది. రెండు సినిమాల మధ్య కేవలం 14 రోజుల గ్యాప్ ఉండటంతో థియేటర్ల కేటాయింపు విషయంలో కొంత ప్రభావం పడే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ముఖ్యంగా 'రామాయణ: పార్ట్ 1'కు భారీ స్పందన వచ్చి ఎక్కువ కాలం థియేటర్లలో కొనసాగితే, రెండు వారాల తర్వాత విడుదలయ్యే 'ఓం: చాప్టర్ 1 -- ఉదిరం'కు థియేటర్లు సర్దుబాటు చేయడం కొంత సవాలుగా మారవచ్చు.. అయితే ఈ రెండు సినిమాలు సాయిపల్లవికి ఒక విషయంలో ప్రత్యేకమైన అవకాశాన్ని ఇవ్వనున్నాయి.





# 'జైలర్ 2' కోసం తప్పుకున్న ధనుశ్.. 'ఓం చాప్టర్ 1' కొత్త విడుదల తేదీ ఖరారు!

కోలీవుడ్ స్టార్ హీరో ధనుశ్, లెజెండరీ నటుడు మమ్ముట్టి ప్రధాన పాత్రలలో నటిస్తున్న తాజా చిత్రం 'ఓం చాప్టర్ 1'. ఈ సినిమా విడుదల తేదీని తాజాగా ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమాను నవంబర్ 20, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ స్పష్టం చేశారు. ఈ చిత్రానికి రాజ్‌కుమార్ పెరిసామి దర్శకత్వం వహిస్తున్నారు. ముందుగా అనుకున్న ప్రకారం ఈ సినిమా అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అయితే సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'జైలర్ 2' అక్టోబర్ 15న విడుదలవుతుండటంతో, రజినీకాంత్ పై ఉన్న అపారమైన గౌరవంతో ధనుశ్ ఈ సినిమా విడుదల తేదీని వాయిదా వేస్తున్నట్లు గతంలోనే ప్రకటించారు. రూ. 600 కోట్లకు పైగా వసూళు సాధించిన 'జైలర్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న 'జైలర్ 2'తో బాక్సాఫీస్ వద్ద పెద్ద ఎత్తున క్లాష్ ఏర్పడకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. రజినీకాంత్ సినిమాతో పాటు, దీపావళి బరిలో నిలవాలని భావించిన హిందీ చిత్రం 'రామాయణ పార్ట్ వన్' మరియు సూర్య నటిస్తున్న 'సీన్' సినిమాలతో కూడా ఎలాంటి పోటీ లేకుండా ఉండేందుకే ఈ నవంబర్ తేదీని లాక్ చేసినట్లు వెల్లడించారు. పరిశ్రమలో పెద్ద సినిమాలు ఒకరి నిర్ణయాలను మరొకరు గౌరవించుకోవాలని, పరస్పర అవగాహనతో ముందుకు వెళ్లాలని ధనుశ్ అభిప్రాయపడ్డారు. రాజ్‌కుమార్ పెరిసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సాయి పల్లవి, శ్రీలీల, నసీరుద్దీన్ షా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండగా, ఎజిల్ అరసు కె. సినిమాటోగ్రఫీ, ఆర్. కలైవనన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శ్రద్ధా అగర్వాల్, ధనుశ్, అజ్మత్ జగ్మగ్ సంయుక్తంగా వండర్ బార్ ఫిల్మ్స్, ఆర్ టేక్ స్టూడియోస్ పతాకాలపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# ఆ నీచులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టను: ఎన్టీఆర్ వార్నింగ్



గత కొన్ని గంటలుగా సోషల్ మీడియాలో 'చుట్టమల్లే'(దేవర సినిమా) పాట తెగ వైరల్ అవుతుంది. ఏఐ ద్వారా అత్యంత నీచంగా ఎడిట్ చేసిన ఈ వీడియోని కొంతమంది సోషల్ మీడియాలో షేర్ చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. అలాంటివారిపై హీరో ఎన్టీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఏఐ ద్వారా ఎడిట్ చేసిన ఆ వీడియోని షేర్ చేసిన వారిపై లీగల్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించాడు. ఒక ఆడపిల్లను అత్యంత అవమానకరంగా చూపేందుకు ఏఐని ఉపయోగించడం సిగ్గు చేటు అని.. ఎట్టిపరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టబోనని హెచ్చరించాడు. ఈ మేరకు ఎక్స్‌లో సుధీర్ఘమైన పోస్ట్ పెట్టాడు.

'మహిళలను తల్లులుగా, దేవతలుగా గౌరవించే దేశంలో.. 'మాతృదేవోభవ' అనేది కేవలం ఒక మాట మాత్రమే కాదు, మన సంస్కృతిలో భాగం. అలాంటి సమాజంలో కొందరు ఇంత దిగజారి.. ఒక మహిళను అత్యంత అవమానకరంగా చూపించేందుకు ఏఐ (గ్రూ×) సాంకేతికతను దుర్వినియోగం చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. ఇలాంటి దారుణమైన మార్ఫింగ్ వీడియోను రూపొందించేందుకు ఏఐని ఉపయోగించడం సిగ్గుచేటు. 'చుట్టమల్లే' వీడియోను మార్ఫింగ్ చేసి, అసభ్యకరంగా రూపొందించిన ఆ నీచులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టను. ఈ వీడియోను రూపొందించిన వారితో పాటు దాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిపై కూడా అన్ని రకాల చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. దయచేసి ఇలాంటి కంటెంట్‌ను ఎవరూ చూడొద్దు.. షేర్ చేయొద్దు.. ఎంగేజ్ అవ్వొద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు బాధితురాలు మరొకరు కావచ్చు.. రేపు అది మీ తల్లి, సోదరి, భార్య లేదా కుమార్తె కావచ్చు. ఇది చాలా తీవ్రమైన సమస్య. ఏఐ సాంకేతికత దుర్వినియోగాన్ని అరికట్టేందుకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్రం కూడా కఠినంగా వ్యవహరించాలని, పటిష్ఠమైన నిబంధనలు తీసుకురావాలని కోరుతున్నాను' అని ఎన్టీఆర్ ట్వీట్ చేశాడు.

# అల్లు అర్జున్ 'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి లేదా .. క్లారిటీ ఇచ్చిన హీరోయిన్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. దీంతో సినిమా కథ, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన పలువురు ప్రముఖ కథానాయికలు కనిపించనున్నారనే వార్తలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీపికా పదుకొణె, రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ వంటి పేర్లు ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌తో ముడిపడి ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలో మరో హీరోయిన్ పేరు కూడా తెరపైకి వచ్చింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ సినిమాల్లోనూ గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య లక్ష్మి 'రాకా'లో నటించబోతున్నారంటూ ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్త అభిమానుల్లోనూ ఆసక్తిని పెంచింది.అయితే తాజాగా ఈ ప్రచారంపై ఐశ్వర్య లక్ష్మి స్వయంగా స్పందించింది. తాను 'రాకా' సినిమాలో భాగం కాదని ఆమె స్పష్టం చేసింది. అంతేకాదు, తనను ఎవరైనా ఈ సినిమాలో చేర్చాలని సరదాగా స్పందించడం ఆసక్తికరంగా మారింది. దీంతో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐశ్వర్య లక్ష్మి 'రాకా' తారాగణంలో లేరని భావించవచ్చు. అయితే సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో భవిష్యత్తులో తారాగణానికి సంబంధించి మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది. అల్లు అర్జున్, అట్లీ కలయికలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అట్లీ గతంలో భారీ కమర్షియల్ అంశాలతో సినిమాలను తెరకెక్కించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు అల్లు అర్జున్‌తో కలిసి చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు సమాచారం. సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు భాగం కానున్నారనే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా కథకు అనుగుణంగా ఒకటి కంటే ఎక్కువ కీలక మహిళా పాత్రలు ఉండనున్నాయని, వాటి కోసం స్టార్ హీరోయిన్లను తీసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే పూర్తి తారాగణంపై చిత్రబృందం అధికారికంగా ప్రకటించే వరకు ప్రచారంలో ఉన్న పేర్లను నిర్ధారించలేం.'రాకా' సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512